MAHILA SADHIKARATHA

# మహిళా సాధికారత

స్వయంసహాయ ఉద్యమ సమాచార తెలుగు మాస పత్రిక

mas

సంపుటి: 21 సంచిక: 3 రంగారెడ్డి నవంబర్ 2022 పేజీలు : 36 వెల : రూ. 10/-

## పొదుపు సహకార సంఘాల సమావేశం !



సమావేశం సందర్భంగా ఏపిమాస్ సి ఇ ఓ శ్రీ సి ఎస్ రెడ్డితో సంఘాల సభ్యుల గ్రూప్ ఫోటో

## కొనుగోలుదారుల, అమ్మకందారుల సమావేశం !




హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో ప్రసంగిస్తున్న ఏపిమాస్ సి ఇ ఓ శ్రీ సి ఎస్ రెడ్డి









వ్యవసాయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చిత్తూరు జిల్లాలో ఏపిమాస్ అధ్యయన దృశ్యాలు

**అత్యుత్తమ ఎస్ హెచ్ జి సమాఖ్యలకు ద్వితీయ వార్షిక**

**జాతీయ పురస్కారాలు ... 2022**

ఏపిమాస్ , ఎనేబుల్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో ...

నామినేషన్లకు చివరితేదీ 17-11-2022

వివరాలు: 7వ పేజీలో ...



పట్టణ ప్రాంతాలలో పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ ప్రాజెక్ట్ ప్రారంభ కార్యశాల






భువనగిరి ఆజీవ ఎఫ్ పి సి చే గ్రామీణ మహిళా రైతు దినోత్సవం



ఏపిమాస్ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఒక దృశ్యం

PRAGATI OFFSET ప్రగతి ఆఫ్‌సెట్

NABARD నాబార్డ్ సౌజన్యంతో ....

# భూమి, నీటి సంరక్షణ మరియు యాజమాన్యం

భూమిలో సారం ... మొలకకు ఆధారం

కీలక దశలో అందే నీరే పెరిగే పంటకు జీవం

## చేపట్టే పనులు

### నీటి సంరక్షణ - యాజమాన్యం


సూక్ష్మ సాగు - స్ప్రింక్లర్


సూక్ష్మ సాగు - బిందుసేద్యం


పంటకు జీవం
రెయిన్‌గన్


భూగర్భ నీటిని
పంచుకోవడం


ఆరు తడి
పంటలసాగు


సోలార్
పంపుసెట్ల ఏర్పాటు

### భూసార, నీటి సంరక్షణ


గ్రిడ్ లాక్ పద్ధతి


పొలాలలో నీటి కుంటలు
(ఫార్మ్ పాండ్)


చిన్న చిన్న
ఊట కుంటలు


రాతి కట్టలు

NABARD

# మహిళా సాధికారత

సంపుటి 21 సంచిక 3




సంపాదకీయం

## రైతు మహిళలు !

'**సొ**మ్మొకరిది, సోకొకరిది ' అని ఒక సామెత! అంటే కష్టపడేవారు ఒకరైతే , ఆ కష్టానికి గుర్తింపు పొందేవారు మరొకరన్నమాట. ఈ సామెత మహిళా రైతుల విషయంలో చక్కగా వర్తిస్తుంది. సామాజిక ప్రాధాన్యంలో స్త్రీ పురుష వివక్ష కాదనలేని ఒక చేదు నిజం. ఐతే ముఖ్యంగా వ్యవసాయ రంగంలో, అసంఘటిత శ్రామిక రంగంలో ఈ వివక్ష మరీ ఎక్కువగా వున్నది. వ్యవసాయ రంగంలో మహిళా రైతుల ప్రాతినిధ్యం, వ్యవసాయ కార్యకలాపాలలో వారి పాత్ర పురుష రైతులకంటె చాలా ఎక్కువ. భూమిని నాగళ్ళతోనో, ట్రాక్టర్లతోనో దున్ని పంటకు సిద్ధం చేయడం; విత్తనాలు , పురుగు మందులు సమకూర్చుకోవడం వంటి కొన్ని వ్యవసాయ పనులలోనే పురుష రైతులు ఎక్కువగా కనిపిస్తారు కాని, నాట్లు వేయడం నుంచి, కలుపు తీయడం, యితర సస్య రక్షణ చర్యలు చేపట్టడం, పంట కోయడం వరకు అన్నిటా మహిళారైతులు లేనిదే అసలు అడుగే ముందుకు పడదు. ఇక వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి, పశుపోషణ, కోళ్ళపెంపకం, అటవీ ఉత్పత్తుల సేకరణ మొదలైన కార్యకలాపాలను దాదాపు పూర్తిగా మహిళా శ్రామిక రంగాలుగా భావించవచ్చు. శ్రామిక మహిళలలో 65శాతానికి పైగా వ్యవసాయరంగానికి చెందినవారే. గ్రామీణ ప్రాంతాలలో ఈ దామాషా 75 శాతం వరకు వున్నట్టు అధ్యయనాలు పేర్కొంటున్నాయి. మళ్ళీ వీరిలో 80 శాతానికి పైగా దళితులు, ఆదివాసీలవంటి అణగారిన వర్గాలకు చెందినవారే. ఇక శ్రామిక పురుషులలో కేవలం 49.8 శాతం మంది మాత్రమే వ్యవసాయరంగానికి చెందినవారు. అధికశాతం మంది పురుష శ్రామికులు యితర జీవనోపాధులపై ఆధారపడ్డవారే. సమస్య ఏమిటంటే వ్యవసాయ రంగంలో యింత విస్తృతంగా మహిళా ప్రాతినిధ్యం వున్నప్పటికి మహిళా రైతులకు, వారి కృషికి, శ్రమకు చట్టపరంగా కాని, సామాజికంగా కాని గుర్తింపే లభించడం లేదు. భూములు వారి పేర వుండవు, ప్రభుత్వాలు వారిని రైతులుగా గుర్తించవు, వ్యవసాయానికి సంబంధించిన ఏ ప్రోత్సాహకాలకు వారికి అర్హత వుండదు. సమానమైన పనికి సమాన వేతనం అనే సూత్రం వున్నప్పటికి పురుషులకు యిచ్చే కూలీలో సగమో,ముప్పాతికో మాత్రమే వారికి లభిస్తుంది. ఇక కుటుంబ పరంగా కూడా పంటల ఎంపిక, వ్యవసాయ ఉత్పాదకాల కొనుగోళ్ళు, ఉత్పత్తుల మార్కెటింగ్ వంటి నిర్ణయాత్మక అంశాలలో మహిళలకు బొత్తిగా ప్రాధాన్యం వుండదు. మహిళా రైతులుగా గుర్తింపు లేనందువల్ల ప్రభుత్వ పథకాలకు వారు అర్హులు కారు. ఈ దుస్థితిని నివారించాలని, తమకు రైతులుగా గుర్తింపు కల్పించాలని మహిళా రైతులు ఎన్నో విన్నపాలు చేస్తున్నారు, ఎలుగెత్తి చాటుతున్నారు, నిలదీస్తున్నారు, నిగ్గదీస్తున్నారు. అయినా పరిస్థితిలో ఏ మాత్రం మార్పు రావడం లేదు. ఇటీవలే (అక్టోబర్ 15 వ తేదీ) మహిళా రైతు దినోత్సవాన్ని పాటించి మళ్ళీ తమ డిమాండ్లను ఏకరువు పెట్టారు. వ్యవసాయ మహిళలను రైతులుగా గుర్తించాలనేది నూటికి నూరు పాళ్ళు న్యాయమైన డిమాండ్. ప్రభుత్వాలు, సమాజం ఈ సహజ న్యాయసూత్రానికి న్యాయంచేయడం అవసరం. ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డు మాదిరిగా మహిళా రైతులకు గుర్తింపు కార్డులు యివ్వాలి. వ్యవసాయ రంగ ప్రోత్సాహకాలకు సంబంధించిన ప్రభుత్వ పథకాలకు వారికి అర్హత కల్పించాలి. రైతుల ఆత్మహత్యలను కూడా దృష్టిలో వుంచుకుని ఒంటరి మహిళలకు, యజమానిని కోల్పోయిన కుటుంబాల మహిళలకు వారి పొలాలపై , వ్యవసాయ వనరులపై వారి పారంపర్య హక్కులకు రక్షణ కల్పించడం అవసరం. మనది ప్రజాస్వామ్య దేశం. కేవలం ఒక్క ఓటు మెజారిటీ ప్రభుత్వాల ఏర్పాటును, పతనాన్ని నిర్ణయించే వ్యవస్థ. ఇటువంటి వ్యవస్థలో అత్యధిక సంఖ్యలో వున్నవారికి హక్కులే లేకపోవడం విడ్డూరం, దుర్మార్గం. ప్రభుత్వ చర్యలకు, చట్టపరమైన అంశాలకే పరిమితం కాకుండా సమాజం కూడా మహిళా రైతులకు సముచిత న్యాయం జరిగేలా శ్రద్ధ వహించాలి. మహిళా రైతుల ఈ న్యాయమైన కోర్కెలకు ఏపిమాస్ పూర్తి మద్దతు యిస్తున్నది. అన్ని రంగాలలో మహిళాభివృద్ధి కోసం పాటుపడుతున్న ఏపిమాస్ మొదటినుంచి మహిళలకు సముచిత ప్రాతినిధ్యం, ప్రాధాన్యంకోసం కృషిచేస్తున్నది. ఏపిమాస్ మార్గదర్శకత్వంలోని ఎఫ్ పి ఓ లు, ఎఫ్ పి సి లలో మహిళా సభ్యత్వం పెరిగి, మహిళా రైతులు ప్రయోజనం పొందేలా, నిర్ణయాత్మక పాత్ర వహించేలా శ్రద్ధవహిస్తున్నది. వచ్చే మహిళా రైతు దినోత్సవాన్ని మన ఉభయ తెలుగు రాష్ట్రాలలోనైనా మహిళా రైతులకు గుర్తింపు లభించిన మహోత్సవంగా జరుపుకోవాలని అశిద్దాం.

టి. చంద్రశేఖర రెడ్డి


Edited, Printed, Published and owned by **T.Chandra Sekhar Reddy;** Printed at Kala Jyothi Process Pvt.Limited, S No:185, Kondapur, Hyderabad-500133, Ranga Reddi District, Telangana;Published at Mahila Abhivruddhi Society, Andhra Pradesh (APMAS), Plot No.11&12,HUDAColony, Tanesha Nagar, Near DreamVally,Manikonda,Rangareddi District,Hyderabad-500089. **Editor:T.Chandra Sekhar Reddy**


బలహీనతలను వదులుకోవడం వల్ల కాదు, బలాలను పెంచుకోవడం వల్లనే లక్ష్యం సాధ్యం

# మహిళా సాధికారత

ఎడిటర్ : టి.చంద్రశేఖర రెడ్డి అసోసియేట్ ఎడిటర్ : జె.వి. క్రిష్ణమూర్తి

ఎడిటోరియల్ కమిటి : ఏ. కళామణి, ఎస్. రామలక్ష్మి, ఎన్.వినాయకరెడ్డి, బి.వెంకటేశ్వర్లు

కంపోజింగ్, డిజైనింగ్ : ఎన్. రమాదేవి కన్సల్టెంట్ : కె.రఘురామరాజు

## లోపలి పేజీలలో ....

- రైతుల సాగు సమస్యలపై ఏపిమాస్ అధ్యయనం ...05
- 'వాష్' కార్యక్రమాలపై ఒంగోలులో వర్క్‌షాప్ ...06
- ఎస్‌హెచ్‌జి సమాఖ్యలకు జాతీయ పురస్కారాలు ...07
- జాతీయస్థాయి సమాఖ్యలకు ఏపిమాస్ శిక్షణ ...08
- సుస్థిరత దిశగా రైతు ఉత్పత్తిదారు సంస్థలు ...10
- మహిళా రైతులకు 12 మూలస్తంభాలపై శిక్షణ ...13
- ఆజీవ ఎఫ్ పి సి ఆధ్వర్యంలో మినీ దాల్‌మిల్లు ...16
- గ్రామాల్లో విస్తృతంగా అరబిందో సేవలు ...18
- తెలంగాణకు 13 స్వచ్ఛ గ్రామీణ అవార్డులు ...19
- ఉత్సాహంగా ధీశాలి ఎఫ్‌పిసి 5వవార్షికోత్సవం ...20
- చిత్తూరు ఎఫ్‌పిఓల బృందం మహారాష్ట్ర పర్యటన ...21
- ఆహారరంగంలో ఆలోచనలపై ఇర్మా శిక్షణ ...22
- తెలంగాణాలో ఎఫ్‌పిఓల మహాసభలు ...26
- ఏపిమాస్ కు మరి ఏడు ఎఫ్ పి ఓలు ...27
- పంటలు దివాలా,పచ్చళ్ళు కోటీశ్వరులను చేశాయి...28
- గ్రామ సమాఖ్య మహిళలకు అధ్యక్షురాలి టోకరా ...30
- స్త్రీనిధి రుణబకాయిల గోల్‌మాల్ ! ...31
- భర్త ఆదాయ వివరాలు భార్య సమాచారహక్కు ...32
- మనదేశంలో మహిళలపై పెరుగుతున్న దాడులు! ...33
- రాత్రి 7కాగానే ఊరిలో టీవీలు, ఫోన్లు బంద్...! ...34

## 'మహిళాభివృద్ధి సొసైటీ' (మాస్)

'మహిళా సాధికారత' పత్రిక మాతృసంస్థ మహిళాభివృద్ధి సొసైటీ. దీనిని ఏపిమాస్ అని, మాస్ అని కూడా సంక్షిప్తంగా పిలుస్తారు. 2001జూన్ 14 వ తేదీన పబ్లిక్ సొసైటీగా మహిళాభివృద్ధి సొసైటీ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంగా ఏర్పాటైంది. తెలుగు రాష్ట్రాలలో, మన దేశంలోని ఇతర అనేక రాష్ట్రాలలో స్వయంసహాయ సంస్థల సుస్థిరాభివృద్ధికి విశేష సేవలను అందించిన ఈ సంస్థ ప్రస్తుతం రైతుల అభ్యున్నతికి, పర్యావరణ పరిరక్షణకు, ఆదర్శ గ్రామాల నిర్మాణానికి, స్వయంసహాయ సంస్థల స్వయం నియంత్రణకు గణనీయమైన కృషి చేస్తున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ప్రధాన కార్యదర్శిగా పనిచేసి పదవీ విరమణ చేసిన శ్రీ కె. మాధవరావు ఛైర్మన్‌గా వివిధ రంగాలలో విశేషానుభవం గడించిన ప్రముఖులు ఈ సంస్థ పాలకవర్గంలో వున్నారు. సంస్థ వ్యవస్థాపక సి ఇ ఓ శ్రీ సి ఎస్ రెడ్డి ఎండి గా, సిఇఓ గా వున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, బీహార్‌లలో కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఈ సంస్థకు ప్రధాన కార్యాలయంతోపాటు, ఒక ప్రాంతీయ కార్యాలయం, 21 క్షేత్ర కార్యాలయాలు వున్నాయి. దాదాపు 250 మందికి పైగా సిబ్బంది వున్నారు. ప్రజలకు అవగాహన కలిగించడం కోసం మహిళా సాధికారత పత్రికతోపాటు వివిధ వైజ్ఞానిక పుస్తకాలను, ఈ సంస్థ ప్రచురిస్తుంటుంది.



| ప్రోత్సాహక చందా | | |
|---|---|---|
| ఏడాదికి | : | రూ. 110 |
| రెండేళ్లకు | : | రూ. 200 |
| మూడేళ్లకు | : | రూ. 280 |

| ప్రకటన ఛార్జీలు | |
|---|---|
| మల్టీకలర్ ఫస్ట్ పేజి (సగం)/బ్యాక్ పేజి(పూర్తి) | : రూ. 25,000 |
| మల్టీకలర్ ఇన్‌సైడ్ కవర్ పేజి (పూర్తి) | : రూ. 15,000 |
| బ్లాక్ అండ్ వైట్ లోపలి పేజి (పూర్తి) | : రూ. 10,000 |

**చందాలు లేదా ప్రకటనలకోసం పంపే డిడిలను 'ఏపిమాస్ -హైదరాబాద్' పేరుమీద పంపాలి**


మహిళా సాధికారత, ఏపిమాస్ కార్యాలయం, ప్లాట్ నెం.11-12, హుడా కాలని, తానీషా నగర్, డ్రీమ్‌వ్యాలీ దగ్గర, మణికొండ, రంగారెడ్డి జిల్లా, హైదరాబాదు-500089. ఫోన్ : 08413-403118
Web: www.apmas.org, E Mail: info@apmas.org

పరిస్థితులు నీకు అనుకూలించడం కాదు, నీవే వాటిని అనుకూలంగా మార్చుకోవాలి

# రైతుల సాగు సమస్యలపై ఏపిమాస్ అధ్యయనం

– ఎన్ ప్రహ్లాదయ్య

ఆంధ్రప్రదేశ్ లోని చిత్తూరు, అన్నమయ్య జిల్లాలలో ఏపిమాస్ 25 మండలాలలో చిన్న, సన్నకారు రైతుల అభివృద్ధికి ఎఫ్ పి ఓలు, ఎఫ్ పి సిల (రైతు ఉత్పత్తిదారు సంస్థల) ద్వారా అనేక కార్యక్రమాలు అమలు జరుపుతున్న విషయం 'మహిళా సాధికారత' పాఠకులకు విదితమే. వీటితో పాటు తాజాగా సన్న, చిన్న కారు రైతులు యిప్పటికీ ఎదుర్కొంటున్న సాగు సమస్యలను (వల్నరబిలిటిస్) తెలుసుకొని తదనుగుణంగా వివిధ కార్యక్రమాలను రూపొందించుటకు ఏపిమాస్ ఐదు బృందాలను ఏర్పాటు చేసి పలమనేరు, మందనపల్లి, కురబలకోట, పెద్దమండ్యం, పీలేరు అనే ఐదు మండలాలలో అధ్యయనాన్ని చేపట్టింది.



ఏపిమాస్ ప్రధాన కార్యాలయము నుండి నలుగురు అధికారులు, క్షేత్ర స్థాయి నుండి అరుగురు అధికారులు ఈ అధ్యయనంలో పాల్గొన్నారు. ఈ అధ్యయనంలో వ్యక్తిగతంగాను, సమూహం గాను కొంతమంది రైతులను కలిసి అధ్యయనం చేయడం జరిగింది. ఈ అధ్యయన ఫలితాల ప్రాతిపదికగా ఏపిమాస్ సంస్థ ఇకపై చేపట్టబోయే వివిధ రకాల అభివృద్ధి కార్యక్రమాలను రూపొందిస్తుంది.

ఈ అధ్యయనంలో ప్రాధమికంగా ఈ క్రింది అంశాలను గమనించడం జరిగింది.

1. అధిక ఉత్పత్తి ఖర్చులు
2. విపరీత చీడపీడల వలన ఆశించిన ఉత్పత్తి రాకపోవడం
3. విపరీతంగా రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందులు వాడుతున్నందువలన రైతులకు ఆరోగ్య సమస్యలుతో పాటు భూసారము తగ్గుతున్నది.
4. ఎక్కువగా ఒకే పంటపై ఆధారపడడం వలన కొందరు రైతులు ఎడతెగని నష్టాలను ఎదుర్కొంటున్నారు
5. వ్యవసాయ పనులకు కూలీల కొరత
6. రైతులకు సకాలంలో కావలసిన సలహాలు లేకపోవడం
7. వ్యవసాయం లాభసాటి కాకపోవడంతో కొందరు రైతులు వ్యవసాయం వదిలి యితర జీవనోపాధులకు మరలుతున్నారు
8. తగిన మార్కెటింగ్ సదుపాయాలు లేక ఒక్కొక్కసారి పొలాల వద్దనే పంటలను వదిలి వేస్తున్నారు
9. అటవీప్రాంత రైతులు పందులు, కోతులు, నెమళ్ళు, మొదలగు వన్య ప్రాణుల వలన పంట నష్టపోవడం
10. ప్రభుత్వ ఆర్థిక సహాయం, బ్యాంక్‌ల రుణాలు సరిపోక కొందరు రైతులు వడ్డీ వ్యాపారులపై ఆధారపడుతున్నారు
11. నాణ్యమైన నారు కొరతవల్ల నాసిరకం నారు కొనుగోలు చేసిన ఫలితంగా పంట సరిగా పండక పంట ఎదుగుదల కోసం ఎక్కువ ఖర్చు పెట్టవలసి వస్తున్నది.
12. పెద్దమండ్యం లాంటి మండలాలలో రైతులు బోరు బావులు లేక భూములు బీడు పెడుతున్నారు
13. చిన్న కాలువలు, ఏటి ప్రక్క భూములలో వేసిన పంట ఆకస్మిక వరదల వలన దెబ్బతిని, చిన్న రైతులు ఎంతగానో నష్టపోతున్నారు.

■

# 'వాష్' కార్యక్రమాలపై ఒంగోలులో వర్క్‌షాప్

**– సత్యనారాయణ**

**ఏ**పీమాస్ ఆధ్వర్యంలో 'నీరు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత' పై ప్రకాశం జిల్లాలోని ఒంగోలు మెప్మా కార్యాలయంలో మెప్మా సిబ్బందికి (సిఎంఎంఎస్, ఓబీస్, సిఓస్, టిఎల్ఎఫ్, హెచ్ఆర్పీస్) శిక్షణ ఇవ్వడం జరిగింది.

శిక్షణలో భాగంగా నీరు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత గురించి గ్రూపులోని ప్రతి ఒక్క సభ్యురాలికి అవగాహన కల్పించి, వాటిని పాటించే విధంగా చూడాలని హెచ్ఆర్పిఎస్, టిఎల్ఎఫ్, ఓబీస్, సిఓస్, సిఎంఎమ్స్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ టి. రవికుమార్ తెలియజేశారు. సాడ్స్ సి ఓ శ్రీ సునీల్ నీరు, పారిశుద్ధ్యం, పరిశుభ్రత గురించి వివరిస్తూ ఎస్ ఎల్ ఎఫ్ లో ఒక అజెండా చర్చ జరిగితే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు.



డిఎంహెచ్ఓ నుండి వచ్చిన శ్రీనివాసరావుగారు మాట్లాడుతూ నీరు కలుషితమైతే ఎటువంటి వ్యాధులు





వస్తాయో, పారిశుధ్యం పరిసరాలు పరిశుభ్రంగా లేకపోతే వచ్చే వ్యాధులు, వాటి నష్టాల గురించి, సీజనల్ వారీగా వచ్చే వ్యాధుల గురించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. ఈ వ్యాధులు, వాటి పరిష్కార మార్గాల గురించి, ఎస్ ఎల్ ఎఫ్ లో వివరించాలని తెలిపారు.

మెప్మా హెల్త్ అండ్ న్యూట్రిషనటిస్ట్ కల్పన గారు మాట్లాడుతూ ఎస్‌హెచ్‌జి, ఎస్ ఎల్ ఎఫ్, టి ఎల్ ఎఫ్‌లలో ప్రతి సభ్యురాలు సరైన పోషణ, వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే, వారి పక్కన ఉన్నవారు కూడా పాటిస్తారని, తద్వారా 80% వ్యాధులు నివారించవచ్చని సూచించారు. ఏపిమాస్ వారితో కలిసి మెప్మా సిబ్బంది వాష్ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించాలని సిబ్బందిని కోరారు.

ఏపిమాస్ వాష్ మేనేజర్ ఎల్. భవానిగారు మాట్లాడుతూ వాష్ ప్రాముఖ్యత, వాష్ అంశాలు లోపిస్తే వచ్చే నష్టాలు, వాటిని ఎలా అధిగమించాలో వివరించారు. ప్రతి ఒక్క ఎస్‌హెచ్‌జి మెంబర్‌కి వాష్ రుణాలు అందేలా చూడాలని, వాటిని వారు సక్రమంగా వినియోగించుకోవాలని, ఎస్‌హెచ్‌జి వారు వాష్ అంశాన్ని ఒక అజెండాగా పెట్టుకొని ప్రతి మీటింగ్‌లో చర్చించాలని, వాష్ కార్యక్రమాన్ని విజయవంతంగా ఏపిమాస్ , మెప్మా వారు ప్రకాశం జిల్లాలో నిర్వహించి, ప్రాజెక్టుకు మంచి పేరు తేవాలని సిబ్బందికి సూచించారు.

ఈ కార్యక్రమంలో ఏపిమాస్ రీజియనల్ కో ఆర్డినేటర్ శ్రీ సత్యనారాయణ, శ్రీ చైతన్య పవన్ కూడా పాల్గొన్నారు. ■

**విజేతలమార్గంలో నడవడం మంచిదే , కాని నీ అడుగులు నీవిగా వుండేలా చూసుకో**

# ఎస్ హెచ్ జి సమాఖ్యలకు జాతీయ పురస్కారాలు

ఏపిమాస్ సంస్థ , ఎనేబుల్ నెట్‌వర్క్ సంయుక్తంగా నాబార్డ్ తోడ్పాటుతో 2021వ సంవత్సరంలో ఎస్ హెచ్ జి సమాఖ్యలకు జాతీయ పురస్కారాలను ప్రవేశపెట్టాయి. భారతదేశంలో నిర్వహణపరంగా అత్యుత్తమమైన ఎస్ హెచ్ జి సమాఖ్యలను గుర్తించి, గౌరవించాలన్న లక్ష్యంతో ఈ పురస్కారాలను ఏర్పాటు చేశారు. ఆ శ్రేణిలో ద్వితీయ వార్షిక పురస్కారాలను 2022 డిసెంబర్‌లో ప్రదానం చేస్తారు. ఈ పురస్కారాలకోసం నామినేషన్లకు చివరి తేదీ 17-11-2022.

అర్హతలు

ఎస్ హెచ్ జి సమాఖ్యలు గ్రామీణ ప్రాంతానికి చెందినవైనా, పట్టణ ప్రాంతానికి చెందినవైనా కూడా ఈ పురస్కారాలకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హమైనవే. ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన సమాఖ్యలైనా, ఎన్ జి ఓలు ఏర్పాటు చేసిన సమాఖ్యలైనా కూడా నామినేషన్లు పంపవచ్చు.

**కనీస అర్హతలు**

ఈ క్రింద పేర్కొన్న కనీస అర్హతలు వుంటే ఆ స్వయం సహాయ సమాఖ్యలు (ఎస్ హెచ్ జి ఫెడరేషన్లు) ఈ పురస్కారాలకోసం పరిశీలనార్హమైనవే.


- ప్రధాన భౌగోళిక ప్రాంతాలలోని సమాఖ్యలు: కనీసం 2,000 సభ్యులు లేదా 200 ఎస్ హెచ్ జి లను కలిగి వుండాలి
- కొండప్రాంతాలు, ఐ టి డి ఏ గుర్తించిన గిరిజన ప్రాంతాల లోని సమాఖ్యలు: కనీసం 700 మంది సభ్యులు లేదా 100 ఎస్ హెచ్ జి లను కలిగి వుండాలి
- సమాఖ్య రిజిస్ట్రేషన్ తేదీనుంచి 5 సంవత్సరాలు పూర్తయి వుండాలి. మూడేళ్ళపాటు చట్టబద్ధమైన నిబంధనలను సకాలంలో పూర్తిచేసి వుండాలి
- గత మూడేళ్ళలో నిర్వహణపరంగా స్వావలంబన కనబరచి వుండాలి

ఈ సదవకాశాన్ని వదులుకోకండి .... వెంటనే
http://apmas.in/shgfed2022 కు
మీ నామినేషన్ పంపండి

| ఏ స్థాయిలో ఎన్ని పురస్కారాలు ... వాటి వివరాలు | | |
|---|---|---|
| జాతీయ స్థాయిలో:(03) | జాతీయ స్థాయిలో మొదటి మూడు ఎస్ హెచ్ జి సమాఖ్యలకు నగదు పురస్కారం, ధ్రువపత్రం, మెమొంటో లభిస్తాయి | మొదటి: 1,00,000 రూపాయలు<br>రెండవ: 75,000 రూపాయలు<br>మూడవ: 50,000 రూపాయలు |
| ప్రాంతీయ స్థాయిలో:(10) | ఐదు ప్రాంతీయ స్థాయిలలో (ఉత్తర, దక్షిణ, తూర్పు, పశ్చిమం, ఈశాన్యం) ఎంపికైన మొదటి రెండు ఎస్ హెచ్ జి సమాఖ్యలకు నగదు పురస్కారం ధ్రువపత్రం, మెమొంటో లభిస్తాయి | మొదటి: 40,000 రూపాయలు<br>రెండవ: 20,000 రూపాయలు |
| ప్రత్యేక విభాగం:(01) (స్వావలంబన కలిగిన ఎస్ హెచ్ జి సమాఖ్య | ప్రత్యేక విభాగం కింద దాతృత్వ సంస్థల లేదా ప్రభుత్వ తోడ్పాటు ఏమాత్రం లేకుండా పూర్తి స్వతంత్ర నిర్వహణ కలిగిన ఎస్ హెచ్ జి సమాఖ్యకు నగదు పురస్కారం ధ్రువపత్రం, మెమొంటో లభిస్తాయి | 1,00,000 రూపాయలు |

# జాతీయస్థాయి ఆదర్శ సమాఖ్యలకు ఏపిమాస్ శిక్షణ

– జి.శ్రీనివాస్




**జా**తీయస్థాయి ఆదర్శ స్వయం సహాయక సంఘాల సమాఖ్యలకు ఏపిమాస్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఏపిమాస్ శిక్షణ కేంద్రంలో డి.జి.ఆర్.వి ఆర్థిక సహకారంతో 26-09-2022 నుండి 30-09-2022 వరకు ఐదురోజుల పాటు శిక్షణ నిర్వహించటం జరిగింది. ఈ శిక్షణకు ఎనిమిది రాష్ట్రాలకు చెందిన, పదకొండు స్వచ్ఛంద సంస్థల నుండి 31 మంది అభ్యాసకులు పాల్గొన్నారు. ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో నాలుగు రోజులపాటు శిక్షణ, ఒకరోజు కామారెడ్డి జిల్లాలో క్షేత్ర సందర్శన ఏర్పాటు చేయటం జరిగింది.

శిక్షణ ప్రారంభ కార్యక్రమంలో ఏపిమాస్ ఎం డి, సి ఇ ఓ శ్రీ సి.ఎస్.రెడ్డి పాల్గొని, భారతదేశంలోని మహిళా సంఘాలు, సమాఖ్యల స్థితిగతులను వివరించారు. జాతీయ స్థాయిలో సమాఖ్యల విజన్ 2030 గురించి, సమాఖ్యలను ఏర్పాటు చేస్తున్న సంస్థల పాత్ర ఏవిధంగా ఉండాలో వివరించారు.

అనంతరం ఏపిమాస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ ఎన్. మధుమూర్తి ఏపిమాస్ నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. అభ్యాసకుల స్వానుభవాలను తెలుసుకోవడం కోసం అభ్యాసకులు వారి సంస్థలలో సంఘాలు, సమాఖ్యల కోసం వారు చేస్తున్న కార్యక్రమాల గురించి వారితో చెప్పించారు.

ఏపిమాస్ కన్సల్టెంట్ శ్రీమతి రామలక్ష్మి సమాఖ్య స్వరూప, స్వభావాలను గురించి, రాష్ట్ర, దేశ స్థాయిలోని వివిధ రకాల సమాఖ్యల గురించి చర్చించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో సంఘాల, సమాఖ్యల ఏర్పాటు తీరుతెన్నులన్ను తెలియజేశారు. సమాఖ్యల సమావేశాల నిర్వహణ పద్ధతులపై అవగాహన కల్పించారు. సంఘాలు, సమాఖ్యలు పాటించాల్సిన సహకార సూత్రాలు, పద్ధతులు, సహకార విలువల గురించి వివరించారు. సమాఖ్యల బలోపేతం కోసం ఈ సూత్రాలను ఏవిధంగా అమలుపర్చాలో తెలియజేశారు.

వేగంగా ఆలోచించు, నిదానించి మాట్లాడు



మొదటి రోజు జరిగిన అంశాలను పునశ్చరణ చేయించి, తదుపరి సమాఖ్యల నిర్మాణం, మహాసభ, పాలకవర్గం, పదాధికారుల వివిధ బాధ్యతలపై అవగాహన కల్పించారు.

ఆదర్శ సమాఖ్యల గురించి వివరించి, ఆదర్శ సమాఖ్య కోసం ఏవిధంగా పని చేయాలో తెలియచేయటం జరిగింది.



మరియు వాష్ కార్యక్రమం అవసరాన్ని, ప్రాధాన్యాన్ని, వివరించడం జరిగింది. స్వయం నియత్రణ ఉద్యమాన్ని పరిచయంచేస్తూ, స్వయం నియంత్రణ ఉద్యమం అమలు తీరును, చేపట్టే కార్యక్రమాలను వివరించాము.

నాయకత్వం బాధ్యతల గురించి , ఎన్నికలు నిర్వహించే విధానాన్ని గురించి వివరించాము. శ్రీనిధి కో-ఆపరేటివ్ బ్యాంకు కార్యక్రమాలపైన, సంఘాలు, సమాఖ్యల నిర్వహణ విధానంపైన అవగాహన కల్పించటం జరిగింది.

**బికనూర్ మండలంలో క్షేత్ర సందర్శన**

శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఒకరోజు క్షేత్ర సందర్శన కోసం కామారెడ్డి జిల్లాలోని బికనూర్ మండలంలోని సంఘాలు, గ్రామ సంఘాలు, మండల సమాఖ్య సభ్యులు, ప్రతినిధులతో సమావేశమై సంఘాలు, సమాఖ్యల నిర్వహణ విధానంపై నేరుగా సభ్యులతో మాట్లాడి అభ్యాసకులు అనేక కొత్త విషయాలపై అవగాహన పొందే అవకాశం కల్పించడం జరిగింది. ఏ.పి.డి గార్లతో సమావేశం కూడా ఏర్పాటు చేశాము. అభ్యాసకులు క్షేత్ర సందర్శనలో నేర్చుకున్న విషయాలపై చర్చించి వారి సందేహాలను నివృత్తి చేయటం జరిగింది. జీవనోపాధి కార్యక్రమాల విధి విధానాలు, సంఘాలలో వాటి అమలు గురించి అవగాహన కల్పించాము. చివరిగా అభ్యాసకులతో ఒక చక్కని భవిష్యత్ ప్రణాళికను తయారు చేయించాము.

ఈవిధంగా ఐదురోజుల పాటు జరిగిన శిక్షణ చివరగా శిక్షణపై అభ్యాసకుల ప్రతిస్పందన తెలుసుకుని , శిక్షణ పూర్వ పరీక్షా పత్రం వ్రాయించి, వారికి సర్టిఫికేట్‌లు , గ్రూప్ ఫోటో యిచ్చి శిక్షణ ముగించాము. అభ్యాసకులు మాట్లాడుతూ, తమకు ఎంతో చక్కగా శిక్షణ యిచ్చారని సంతోషాన్ని వ్యక్తంచేసి, శిక్షణ యిచ్చిన రిసోర్స్ పర్సన్‌లకు, శిక్షణ ఏర్పాటుచేసిన ఏపిమాస్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఐదురోజులశిక్షణలో రిసోర్స్ పర్సన్‌లుగా శ్రీ సి.యస్ రెడ్డి , శ్రీ ఎన్.మధుమూర్తి, శ్రీమతి ఎస్.రామలక్ష్మి, శ్రీ వేద్‌ప్రకాష్ సింగ్, సెర్ప్‌నుండి శ్రీ రవీందర్, శ్రీనిధి కో-ఆపరేటివ్ బ్యాంకు నుండి శ్రీ రాజారావు, ఏపిమాస్ నుండి యింకా శ్రీ కర్రి శ్రీనివాస్, శ్రీమతి భవాని, శ్రీ మహేష్ అలగప్ప, శిక్షణ కో-ఆర్డినేటర్లు శ్రీ జి శ్రీనివాస్, శ్రీమతి లిఖిత శ్రీరామ్ పాల్గొని వివిధ అంశాలపై అభ్యాసకులకు అవగాహన కల్పించారు. ■



# సుస్థిరత దిశగా రైతు ఉత్పత్తిదారు సంస్థలు

-ఎన్ ప్రహ్లాదయ్య

సన్నకారు, చిన్న రైతులతో స్వయం పోషక ఎఫ్‌పిఓలు, ఎఫ్ పి సి లను (రైతు ఉత్పత్తిదారు సంస్థలను) ఏర్పరచి, వాటి ద్వారా సభ్య రైతులకు కావలసిన వివిధ రకాల ఉత్పాదకాలను సముచిత ధరలకు అందింపజేసి, వారు పండించిన ఉత్పత్తులకు మార్కెటింగ్ సమకూర్చడం ద్వారా, వారికి గిట్టుబాటు ధరలనందించాలన్న లక్ష్యంతో ఏపిమాస్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, బీహార్ రాష్ట్రాలలో వివిధ రకాల కార్యక్రమాలను విజయవంతంగా అమలు జరుపుతున్న విషయం 'మహిళా సాధికారత' పాఠకులకు సుపరిచితమే.

ఈ మూడు రాష్ట్రాలలో దాదాపు 84 రైతు ఉత్పత్తిదారు సంస్థలను ఏర్పాటుచేసి వాటిని సుస్థిరత పరుచుటకు అనేక కార్యక్రమాలను రూపొందించి విజయవంతంగా అమలు చేస్తున్నది. మరికొన్ని సంస్థలను కూడా ఈ ఆర్థిక సంవత్సరంలో ఏపిమాస్ ఏర్పాటు చేయనున్నది.

ఈ రైతు ఉత్పత్తిదారు సంస్థలు వివిధ ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల ప్రోత్సాహంతో ఏర్పాటు చేస్తున్నారు. వీటిలో 50 సంస్థలు కేంద్ర ప్రభుత్వ రైతు సంక్షేమ శాఖ వారి పథకంలో భాగంగా, మరికొన్ని రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యాన శాఖ వారి యం ఐ డి హెచ్, ఆర్ కె వి వై పథకాలు, అరబిందో ఫార్మా కంపెని, ఇంకొన్ని విదేశీ దాతృత్వ సంస్థల సహకారంతో ఏర్పాటయ్యాయి.

చట్టపరంగా కొన్ని సంస్థలను ఉత్పత్తి దారు కంపెనీల చట్టం ద్వారా రిజిస్ట్రేషన్ చేయగా, మరికొన్ని సంస్థలను రాష్ట్ర ప్రభుత్వ సహకార సంఘాల చట్టం కింద రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది. ప్రతి సంవత్సరం ప్రతి రైతు ఉత్పత్తిదారు సంస్థ కూడా కొన్ని చట్టబద్ధ కార్యక్రమాలను పూర్తి చేయడం సుస్థిరత సూచికలలో ముఖ్యమైన అంశంగా పేర్కొంటారు. అవి :

- ఛార్టర్డ్ అకౌంటెంట్ ద్వారా లెక్కలను ఆడిట్ చేయించుట
- సంవత్సర వార్షిక ప్రగతి నివేదికలను, ఆర్థిక నివేదికలను సిద్ధం చేసుకోవడం
- వార్షిక మహాసభలను నిర్వహించడం
- వార్షిక మహాసభ తేది నుండి 30 రోజుల లోపు సహకార సంఘాల చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ అయిన సంస్థలు జిల్లా సహకార శాఖ వారికి, కంపెనీల చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్ అయిన సంస్థలు కంపెని సెక్రెటరి ద్వారా రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ వారికి రిటర్నులు దాఖలు దాఖలు చేయడం.

అందులో భాగంగా 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మూడు రాష్ట్రాలలో 2022 మార్చి నెలకంటె ముందు రిజిస్ట్రేషన్ అయిన అన్ని రైతు ఉత్పత్తిదారు సంస్థలు వార్షిక మహాసభలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించుకున్నాయి.

**సమష్టిగా ముందుకు సాగుతూ ....**

రైతు ఉత్పత్తిదారు సంస్థలు దాతల ఆర్థిక సహాయంతో నిర్వహణ సాగిస్తున్నప్పటికి, భవిష్యత్ కార్యక్రమాల దృష్ట్యా అందరితో కలిసి ముందుకు సాగాలన్న ఆలోచనతో ఒకవైపు ప్రభుత్వ అధికారులతో, మరోవైపు రైతులతో పని చేసే ఇతర స్వచ్ఛంద సంస్థల, రైతులకు కావలసిన వివిధ రకాల ఉత్పాదక సేవలు అందించే కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో కలసి ప్రణాళికలు రూపొందించు కుంటున్నాయి. ఫలితంగా వార్షిక మహాసభలకు ఆ ప్రతినిధులందరిని వారినందరిని ఆహ్వానిస్తున్నారు. ఇలా మహాసభలకు ఈ ప్రతినిధులు హాజరయ్యారు.

**ప్రభుత్వ అధికారులు**

- జిల్లా స్థాయి , మండల స్థాయి ఉద్యానశాఖ అధికారులు
- డివిజన్ స్థాయి, మండలస్థాయి పశువైద్య శాఖ

అధికారులు

- మండల స్థాయి వ్యవసాయ అధికారులు
- మండల అభివృద్ధి అధికారులు

**ఎరువులు, పురుగు మందుల కంపెనీల ప్రతినిధులు**

ఎరువులు, పురుగు మందుల తయారీ కంపెనీల ప్రతినిధులు కూడా హాజరై వారి ఉత్పత్తులను ప్రదర్శించారు. వీరు:

- మురుగప్ప గ్రూప్ సంస్థలైన కోరమాండల్ ప్రతినిధులు
- వెంచురా, ఫిబ్సాల్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రైతు సాధికార సంస్థ ద్వారా అమలు జరిపే వివిధ రకాల ప్రకృతి వ్యవసాయ ఉత్పాదకాలను, ఉత్పత్తులను ఈ మహాసభలలో ప్రదర్శించారు.

పాడి పంటలు పథకంలో భాగంగా, చిత్తూరు జిల్లా కురబలకోట , వాల్మీకిపురం మండలాలలో ఏపిమాస్ అమలు జరిపే వివిధ పశుపోషణ , చిరుధాన్య కార్యక్రమాల ఉత్పత్తులను ప్రదర్శించారు.

**వార్షిక మహాసభలలో చర్చించి తీర్మానించిన కార్యక్రమాలు**

- 2021–22 సంవత్సరపు ప్రగతి నివేదిక సమర్పణ – ఆమోదం
- 2021–22 సంవత్సరపు అడిట్ నివేదిక సమర్పణ – ఆమోదం
- 2022–23 సంవత్సరపు కార్యాచరణ ప్రణాళికపై చర్చ –ఆమోదం
- 2022–23 సంవత్సరపు బడ్జెట్‌పై చర్చ – ఆమోదం
- మిగులు నిధుల పంపిణీపై చర్చ – ఆమోదం
- సభ్యత్వం – వాటాధనంపై చర్చ – ఆమోదం
- ఆడిటర్ నియామకం – తీర్మానం
- పాలకవర్గ సభ్యుల ఎన్నికలు
- పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం

**రైతు ఉత్పత్తిదారు సంస్థల ప్రగతి సూచికలు:**

వార్షిక మహాసభల నివేదికల ఆధారంగా కొన్ని ముఖ్య సూచికలను క్రింద ఇవ్వడం జరిగింది.

మొత్తం 51 రైతు ఉత్పత్తిదారు సంస్థలలో మూడు సంస్థలు జిల్లా స్థాయి సమాఖ్యలు కాగా, మిగిలినవి మండల స్థాయి సంస్థలు. ఈ 48 మండల స్థాయి సంస్థలలో మొత్తం 22,943 మంది సభ్యులు ఉన్నారు.

48 మండల స్థాయి సంస్థలలో ఐదు సంస్థలు పూర్తిగా మహిళలతో ఏర్పాటు కాగా, మిగిలినవి మహిళలు, పురుషులతో కలిసి ఏర్పాటైనవి. పూర్తిగా మహిళలతో ఏర్పాటైన ఐదు సంస్థల వార్షిక మహాసభలలో మూడు సంస్థలలో మహిళలతో పాటు పురుషులు కూడా సమావేశంలో పాల్గొని వారి అభిప్రాయాలు తెలపడం పరస్పర సహకారాన్ని సూచిస్తున్నది.

**సుస్థిరాభివృద్ధికి తీర్మానాలు**

1. సభ్యులను పెంచుకొనుట
2. వ్యాపార కార్యక్రమాల పరిధిని, పరిమాణాన్ని పెంచుకొనుట
3. ఇంకా లైసెన్సులు పొందని సంస్థలు ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల లైసెన్సులు పొందుట
4. ప్రకృతి వ్యవసాయ విధానాలను ప్రోత్సహించుట
5. ఉద్యానశాఖ వారి మౌలిక సదుపాయాల సబ్సిడీలను ఉపయోగించుకొని సంస్థ కు కావలసిన కూరగాయల సేకరణ, అమ్మకం కేంద్రాలను నిర్మించుకొనుట
6. అవసరాన్ని బట్టి బ్యాంక్‌ల ద్వారా లేదా ఇతర విత్త సంస్థల నుండి రుణాలను పొందుట

**ఆదాయ విశ్లేషణ :**

2021– 22 సంవత్సరానికి 48 మండల స్థాయి రైతు ఉత్పత్తిదారు సంస్థల సగటు నికర లాభం రూ. 97,288/– కాగా 6 సంస్థలు నికర నష్టంలో వున్నాయి.

నికర లాభంలో వున్న 42 సంస్థల సగటు ఆదాయం రూ.లు 1,09,649. జిల్లా స్థాయి రైతు ఉత్పత్తిదారు సమాఖ్యలలో చిత్తూరు, కర్నూలు జిల్లాల సమాఖ్యలు లాభాల దిశగా ముందడుగు వేస్తున్నాయి.

| సం. | రైతు ఉత్పత్తిదారు సంస్థ పేరు | రాష్ట్రం | సంస్థలోని సభ్యుల సంఖ్య | | పాలకవర్గ సభ్యుల సంఖ్య | | వార్షిక మహాసభలో పాల్గొన్నవారి సంఖ్య | | 2021-22 నికర ఆదాయం రూ. |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | మొత్తం | స్త్రీ శాతం | మొత్తం | స్త్రీ శాతం | మొత్తం | స్త్రీ శాతం | |
| 1. | శ్రీ నల్లగుండరాయస్వామి రైతు ఉత్పత్తిదారుల మాక్స్ లి, బైరెడ్డిపల్లి | ఏపీ | 306 | 7.52 | 12 | 25.00 | 76 | 31.58 | 27467 |
| 2. | కౌండిన్య రైతు ఉత్పత్తిదారుల కంపెని లి. పలమనేరు | ఏపీ | 764 | 31.41 | 5 | 40.00 | 106 | 37.74 | 1904 |
| 3. | వి.కోట వ్యవసాయ ఉత్పత్తిదారులఎంఎసిఎఫ్ లి. | ఏపీ | 978 | 21.68 | 12 | 33.33 | 260 | 30.77 | 306640 |
| 4. | వేంకటగిరికోట రైతుఉత్పత్తిదారుల ఎంఎసిఎస్ లి. | ఏపీ | 318 | 23.27 | 12 | 33.33 | 260 | 30.77 | 31930 |
| 5. | కలికిరి రైతు ఉత్పత్తిదారుల ఎంఎసిఎస్ లిమిటెడ్ | ఏపీ | 540 | 19.07 | 12 | 33.33 | 186 | 3.23 | 139431 |
| 6. | కురబలకోట మహిళారైతుఉత్పత్తిదారుల ఎంఎసిఎస్‌లి. | ఏపీ | 633 | 100 | 12 | 100 | 226 | 88.50 | 386143 |
| 7. | సోమాల రైతుఉత్పత్తిదారుల మాక్స్ లి | ఏపీ | 342 | 10.23 | 15 | 20.00 | 130 | 15.38 | 65415 |
| 8. | పీలేరు రైతు ఉత్పత్తిదారుల కంపెని లి. | ఏపీ | 700 | 39.86 | 8 | 37.50 | 175 | 42.29 | 757392 |
| 9. | వాల్మీకిపురం రైతు ఉత్పత్తిదారుల మాక్స్ లి ఏపీ | 593 | 7.76 | 12 | 41.67 | | 182 | 14.84 | 409659 |
| 10. | తంబళ్లపల్లి రైతు ఉత్పత్తిదారుల మాక్స్ లి | ఏపీ | 342 | 23.10 | 15 | 33.33 | 161 | 9.32 | 180203 |
| 11. | కామధేను రైతు ఉత్పత్తిదారుల ఏపీ పెద్దమండ్యం | ఏపీ | 325 | 3.38 | 15 | 20.00 | 180 | 15.00 | 30148 |
| 12. | పెద్దతిప్పసముద్రం రైతుఉత్పత్తిదారుల మాక్స్ లి | ఏపీ | 225 | 7.11 | 15 | 20.00 | 111 | 7.21 | 45844 |
| 13. | నిమ్మనపల్లి రైతు ఉత్పత్తిదారుల కంపెని లి. ఏపీ | 1393 | 44.72 | 6 | 33.33 | | 73 | 34.25 | 232285 |
| 14. | రామసముద్రం రైతు ఉత్పత్తిదారుల కంపెని లి. | ఏపీ | 2168 | 32.47 | 14 | 21.43 | 123 | 15.45 | 107245 |
| 15. | సదుం రైతు ఉత్పత్తిదారుల కంపెని లి. | ఏపీ | 314 | 0.64 | 15 | 13.33 | 84 | 2.38 | 27757 |
| 16. | మర్యాదరామన్నపట్నం రైతు ఉత్పత్తిదారుల కంపెని లి. మదనపల్లి | ఏపీ | 1377 | 46.91 | 7 | 42.86 | 69 | 37.68 | 138085 |
| 17. | హార్సేలి హిల్స్ రైతు ఉత్పత్తిదారుల కంపెని లి., బి.కొత్తకోట | ఏపీ | 356 | 52.25 | 5 | 40.00 | 118 | 19.49 | 34550 |
| 18. | సోమల మల్లేశ్వరస్వామి రైతు ఉత్పత్తిదారుల ఎంఎసిఎస్ లి. | ఏపీ | 322 | 27.95 | 12 | 25.00 | 107 | 56.07 | 27709 |
| 19. | రెడ్డెమ్మ రైతు ఉత్పత్తిదారుల కంపెని లి., కలకడ | ఏపీ | 338 | 29.88 | 5 | 40.00 | 120 | 30.83 | 51008 |
| 20. | శ్రీ సుగుటూరు గంగమ్మ రైతు ఉత్పత్తిదారుల మాక్స్ లి., పుంగనూరు | ఏపీ | 341 | 37.83 | 12 | 0.00 | 120 | 50.00 | 30499 |
| 21. | నాగులాపురం రైతు ఉత్పత్తిదారుల మాక్స్ లి | ఏపీ | 343 | 9.04 | 12 | 33.33 | 110 | 17.27 | 41868 |
| 22. | విజయపురం రైతు ఉత్పత్తిదారుల మాక్స్ లి ఏపీ | 333 | 11.11 | 12 | 50.00 | | 120 | 33.33 | 0 |
| 23. | ధీశాలి మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెని లి, బొమ్మల రామారం | ఏపీ | 621 | 100 | 12 | 100.00 | 228 | 93.42 | 45211 |
| 24. | ధరణి వ్యవసాయ ఉత్పత్తిదారుల మాక్స్ లి, సదాశివనగర్ | ఏపీ | 819 | 20.02 | 15 | 13.33 | 325 | 9.23 | 123736 |
| 25. | తాడిపత్రి రైతు ఉత్పత్తిదారుల ఎంఎసిఎస్ లి. | ఏపీ | 210 | 0.00 | 12 | 16.67 | 120 | 1.67 | 61303 |
| 26. | పెద్దవడుగూరు మహిళా రైతు ఉత్పత్తిదారుల ఎంఎసిఎస్ లి. | ఏపీ | 522 | 0.00 | 10 | 100.00 | 114 | 87.72 | 262602 |
| 27. | పామిడి మహిళా రైతు ఉత్పత్తిదారుల ఎంఎసిఎస్ లి. | ఏపీ | 401 | 0.00 | 12 | 100.00 | 114 | 55.26 | 86576 |
| 28. | నందీశ్వర రైతు ఉత్పత్తిదారుల కంపెని లి.,సెట్టూరు | ఏపీ | 300 | 31.00 | 12 | 33.33 | 267 | 27.72 | |
| 29. | నల్లమాడ మండల రైతు ఉత్పత్తిదారుల కంపెని లి. | ఏపీ | 1043 | 18.70 | 9 | 33.33 | 120 | 25.00 | 210246 |
| 30. | భూసంపద ఉత్పత్తిదారుల కంపెని లి. నార్నూరు | టిఎస్ | 305 | 0.00 | 12 | 25.00 | 120 | 25.00 | 0 |
| 31. | సిరికొండ సిరి సంపద రైతు ఉత్పత్తిదారుల ఎంఎసిఎస్ లి. | టిఎస్ | 219 | 0.00 | 12 | 16.67 | 85 | 17.65 | 28553 |
| 32. | ఉజ్వల రైతు ఉత్పత్తిదారుల కంపెని లి, ఆసిఫాబాద్ | టిఎస్ | 156 | 0.00 | 12 | 16.67 | 83 | 24.10 | 202477 |
| 33. | శ్రీ నల్లారెడ్డి స్వామి రైతు ఉత్పత్తిదారుల మాక్స్ లిమిటెడ్, గోనెగుండ్ల | ఏపీ | 544 | 20.22 | 5 | 20.00 | 60 | 20.00 | 213762 |
| 34. | రైతు విశ్వంరైతు ఉత్పత్తిదారుల కంపెని లి , గూడూరు | ఏపీ | 158 | 12.03 | 5 | 40.00 | 63 | 7.94 | 1069 |
| 35. | రేనాటి అభ్యుదయ రైతు ఉత్పత్తిదారుల కంపెని లి | ఏపీ | 60 | 3.33 | 5 | 20.00 | 50 | 0.00 | 1500 |
| 36. | రుద్రవరం రైతు ఉత్పత్తిదారుల మాక్స్ లిమిటెడ్ | ఏపీ | 76 | 7.89 | 12 | 16.67 | 50 | 12.00 | 70558 |
| 37. | సిరివెళ్ల రైతు ఉత్పత్తిదారుల మాక్స్ లిమిటెడ్ | ఏపీ | 190 | 11.05 | 12 | 66.67 | 55 | 27.27 | 45905 |
| 38. | రైతు స్వరాజ్యం రైతు ఉత్పత్తిదారుల మాక్స్ లిమిటెడ్, ఎమ్మిగనూర్ | ఏపీ | 503 | 3.98 | 5 | 0.00 | 60 | 16.67 | 120980 |
| 39. | శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి రైతు ఉత్పత్తిదారుల మాక్స్ లి., మిడుతూరు | ఏపీ | 318 | 100 | 15 | 100.00 | 40 | 100.00 | 87676 |
| 40. | రైతు హిత రైతు ఉత్పత్తిదారుల కంపెని లి., గార్లదిన్నె | ఏపీ | 303 | 19.80 | 10 | 30.00 | 29 | 27.59 | 114271 |
| 41. | నేట్టికంత ఆంజనేయస్వామి రైతు ఉత్పత్తిదారుల కంపెని లి,గుంతకల్లు | ఏపీ | 401 | 12.47 | 11 | 18.18 | 38 | 5.26 | 50574 |
| 42. | శ్రీ భ్రమరాంబిక మల్లికార్జునస్వామి మహిళాశక్తి రైతు ఉ.మాక్స్ లి.నందికొట్కూరు | ఏపీ | 509 | 100 | 15 | 100.00 | 175 | 71.43 | 455366 |
| 43. | రామచంద్రాపురంరైతు ఉత్పత్తిదారుల కంపెని లి. | ఏపీ | 385 | 12.73 | 5 | 40.00 | 80 | 25.00 | -18575 |
| 44. | అజీవ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెని లి | ఏపీ | 501 | 100 | 12 | 100.00 | 200 | 100.00 | -8795.8 |
| 45. | రైతు బిడ్డ ఉత్పత్తిదారుల కంపెని లిమిటెడ్, ఇచ్చోడ | టిఎస్ | 233 | 0.00 | 12 | 8.33 | 93 | 6.45 | -38072 |
| 46. | రైతు సాధికారత ఉత్పత్తిదారుల కంపెని లిమిటెడ్, ఆదిలాబాద్ | టిఎస్ | 275 | 0.00 | 12 | 16.67 | 95 | 6.32 | -189784 |
| 47. | ఆదివాసి గిరిజన రైతు ఉత్పత్తిదారుల కంపెని లిమిటెడ్, సిర్పూర్ | టిఎస్ | 200 | 0.00 | 12 | 8.33 | 105 | 19.05 | -198694 |
| 48. | శ్రీ జ్ఞాన సరస్వతీ ఉత్పత్తిదారుల కంపెని లిమిటెడ్, బాసర | టిఎస్ | 340 | 0.00 | 12 | 8.33 | 83 | 2.41 | -139395 |
| **జిల్లా స్థాయి సమాఖ్యలు** **49.** | ఎం.టమాట రైతు ఉ.కంపెని లి.మదనపల్లి | ఏపీ | 23 | 21.74 | 9 | 44.44 | 305 | 26.23 | 862725 |
| 50. | రైతునేస్తం రైతు ఉత్పత్తిదారుల కంపెని లి (అనంతపురంజిల్లా) | ఏపీ | 9 | 0.00 | 18 | 33.33 | 7 | 28.57 | 0 |
| 51. | ఐక్యకృషి రైతుఉత్పత్తి.కంపెని లి.(కర్నూల్ జిల్లా రైతు ఉ.సంస్థల సమాఖ్య) | ఏపీ | 6 | 0.00 | 5 | 20.00 | 28 | 0.00 | 53460 |

**అభివృద్ధిలోని అంతరాలే సమాజంలో అశాంతికి, హింసకు మూలం**

# మహిళా రైతు ఎఫ్‌పి ఓలకు 12 మూలస్తంభాలపై శిక్షణ

– ఆర్.లక్ష్మీదేవి

నమ్మకాన్ని పొదుగు ... ఆదాయాన్ని పెంచు అనే కార్యక్రమం అమలు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని, అనంతపురం జిల్లాకు చెందిన పెద్దవడుగూరు, పామిడి మండలాల మహిళా రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సంఘం పదాధికారులకు, డైరెక్టర్లకు, సభ్యులకు ఈ 12 మూలస్తంభాలపై శిక్షణ ఉద్దేశించబడినది. వ్యక్తిగతంగా, కలిసికట్టుగా నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తూ, అవసరమైన సానుకూల వాతావరణాన్ని, అవకాశాలను కల్పిస్తూ వారి ఆలోచనలలో, దృక్పథంలో, ప్రవర్తనలో మార్పు తీసుకురావడం, తద్వారా రైతుల జీవన విధానంలో, జీవన ప్రమాణాలలో మార్పు తేవడం ప్రధాన ఆశయంగా 12 మూలస్తంభాల ప్రభావం గురించి తెలిపే 4 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

| క్ర సం | రైతు సంఘం పేరు | పంచాయతీ | పల్లె పేరు | శిక్షణ తేదీ | సభ్యులు | సభ్యులు కానివారు |
|---|---|---|---|---|---|---|
| 1. | పెద్దవడుగురు మహిళా రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం | చిత్రచేడు | మొలకతల | ఆగస్టు 2021 | 15 | 6 |
| | | ముప్పాలగుత్తి | ముప్పాలగుత్తి | ఆగస్టు 2021 | 27 | 0 |
| | | భీమునిపల్లె | భీమునిపల్లె | సెప్టెంబర్2021 | 25 | 3 |
| | | కొట్టాలపల్లె | కొట్టాలపల్లె | సెప్టెంబర్ 2021 | 33 | 0 |
| | | కాశేపల్లె | కాశేపల్లె | అక్టోబర్2021 | 26 | 5 |
| 2. | పామిడి మహిళా రైతు ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం | పాళ్యం | పాళ్యం | ఆగస్టు 2021 | 9 | 2 |
| | | రామరాజుపల్లె | ఎదురూరు | ఆగస్టు 2021 | 6 | 6 |
| | | ఖాదర్ పేట | ఖాదర్ పేట | సెప్టెంబర్, 2021 | 35 | 1 |
| | | పాళ్యం తండా | పాళ్యం తండా | సెప్టెంబర్ 2021 | 14 | 5 |

**మొదటి అంశం: శిక్షకుల ఆహ్వానం**

శిక్షణకు అందరినీ ఆహ్వానించి ఒక పుష్పగుచ్ఛం ఒకరికి అందించి, వారు మరొకరికి అదే పుష్పగుచ్ఛం అందించి ఆహ్వానించడం. అలా శిక్షకుల అందరినీ ఒకరికొకరు ఆహ్వానించడం. ఇలా చేయడంతో అందరికీ హృదయపూర్వక ఆహ్వానం ఒక మంచి వాతావరణం ఏర్పడుతుంది.

**రెండవ అంశం: పరిచయం ... పద్ధతి: క్రొవ్వొత్తి ఆట**

శిక్షకులు అందరూ ఒకరికొకరు పరిచయం చేసు కొనుటకు అందరిని వృత్తాకారంలో నిలబెట్టి అందరికీ ఒక్కో క్రొవ్వొత్తిని ఇచ్చి, ఒక క్రొవ్వొత్తిని వెలిగించి ఆ వెలుగును చూస్తూ తన జీవితంలో వెలుగు నింపిన వ్యక్తులను, వారు చేసిన సహాయాన్ని గుర్తు చేసుకుంటూ అందరికి తెలపడం. తరువాత ఆ వ్యక్తి తన చేతిలో ఉన్న క్రొవ్వొత్తితో పక్క శిక్షకుడి చేతిలో ఉన్న క్రొవ్వొత్తిని వెలిగించాలి. తరువాత శిక్షకుడు తన జీవితంలో వెలుగునింపిన వ్యక్తుల గురించి అందరికీ తెలుపుతారు. ఇలా అందరూ వెలుగుని పంచుకుంటూ తమ తమ అనుభవాల్ని పంచుకుంటారు.

**శిక్షకుల స్పందన**

ఈ పద్ధతి ద్వారా వారి జీవితంలో వెలుగు నింపిన వ్యక్తులను (తల్లిదండ్రులను, భర్తను, అత్తమామలను, గురువులను, స్నేహితులను) గుర్తు చేసుకోవడం ఒక చక్కని అనుభవం. ఇదివరకు ఎప్పుడూ తమ జీవితంలో వెలుగు



నింపిన వారిని ఇలా గుర్తు చేసుకోలేదని అభ్యర్థులు సంతోషం వ్యక్తం చేశారు.

**మూడవ అంశం: కమిటీల ఏర్పాటు**

4 రోజుల శిక్షణ బాగా జరిగేందుకు కొన్ని నియమ నిబంధనలు ఏర్పాటు చేసుకుని, వాటిని అమలు పరిచేందుకు శిక్షకులతో కొన్ని కమిటీలు ఏర్పాటు చేయడం. ఉదాహరణకు సమీకరణ కమిటీ, సాంస్కృతిక కమిటీ, సమయపాలన కమిటీ, శుభ్రత కమిటీ. ఈ కమిటీలలో సభ్యుల ఎంపికతో కమిటీల ఏర్పాటు పూర్తి అవుతుంది.

**నాలుగవ అంశం: శిక్షణలో తెలుసుకోవలసిన అంశాలు**

- నమ్మకాన్ని పొదుగు, ఆదాయాన్ని పెంచు అనే కార్యక్రమం ఉద్దేశ్యం ఏమిటి?
- 12 మూల స్తంభాలు అంటే ఏమిటి? మన జీవితంలో వీటి అవసరం ఏమిటి?
- సంఘాన్ని ఏవిధంగా ముదుకు తీసుకుపోవాలి?

**ఐదవ అంశం: మహిళా రైతు సంఘం గురించి పరిచయం**

(పద్ధతి: ప్రసంగం ద్వారా, వీడియో ద్వారా)

ఈ శిక్షణలో ఏపిమాస్ పని చేస్తున్న మండలాలలో మహిళా రైతు సంఘం ఎలా ఏర్పాటు అయింది, దాని ఉద్దేశం ఏమిటి అనేది చర్చించడం జరిగింది. మండలాల లోని చిన్న, సన్నకారు, మహిళా రైతులు అందరూ కలిసికట్టుగా ఉంటూ, రైతులందరికి అవసరం అయిన వ్యవసాయ, వ్యాపార కార్యకలాపాలు (మార్కెటింగ్ ఇన్పుట్, అవుట్ పుట్) కలిసి కట్టుగా నిర్వహించడానికి యిది తోడ్పడుతుంది.

**ఆరవ అంశం: కార్యక్రమం గురించి పరిచయం**

(నమ్మకాన్ని పొదుగు, ఆదాయాన్ని పెంచు)

హైఫర్ ప్రాజెక్ట్ మన జిల్లాలో ఏపిమాస్ సహకారంతో 2021 ఏప్రిల్ నుంచి 2022 డిసెంబర్ వరకు మహిళా రైతు సంఘాల సభ్యులు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగి, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని, తమ జీవితాలలో సానుకూలమైన మార్పుకు దోహదం చేస్తుంది.

**ఏడవ అంశం: ఏపిమాస్ సంస్థ గురించి**

ఏపిమాస్ (మహిళా అభివృద్ధి సొసైటి, ఆంధ్రప్రదేశ్) 2001 వ సంవత్సరంలో ప్రారంభమై, మహిళల అభ్యున్నతి కోసం స్వయంసహాయ సంఘాలను బలోపేతం చేసిన విషయం చెప్పి, ప్రస్తుతం రైతు సంఘాలను ఏర్పాటు చేసుకొని, రైతులకు కావలసిన మెళకువలను, సహకారాన్ని అందిస్తున్న విషయాన్ని వివరించడం జరిగింది.

**ఎనిమిదవ అంశం: నాయకత్వ లక్షణాలు**

(పద్ధతి:ఈ సెషన్ని ప్రసంగం పద్ధతిలో చార్ట్మీద అతికించడం)

**చర్చ:** నాయకుడు/ నాయకురాలు అని ఎవరిని అంటారు, నాయకుడు/ నాయకురాలు అంటే మీకు ఎవరు గుర్తుకు





వస్తారు అని ప్రశ్నించడం జరిగింది.

ఇలా అడిగినప్పుడు అందరూ గాంధీ, నెహ్రూ, శివాజీ, భగత్ సింగ్, ఝాన్సీ లక్ష్మీబాయి, రుద్రమదేవి, ఇందిరా గాంధీలను గుర్తు చేసు కున్నారు. ఇంకా కొంచెం సన్నిహిత పరిచయం వున్న నాయకులు/ నాయకురాళ్ళ గురించి అడగగా, అప్పుడు ఎమ్.ఎల్.ఏ., లేదా ఎమ్.పి., సర్పంచులు, మహిళా సంఘ లీడర్లను పేర్కొన్నారు.

తరువాత ఏ లక్షణాల వల్ల వీరు నాయకులు/ నాయకురాలుగా గుర్తింపు చెందారు అని అడగగా ఈ క్రింద పేర్కొన్న లక్షణాలను వారు తెలిపారు.

- ఏదైనా స్పష్టంగా, దృఢంగా మాట్లాడతారు
- తెలియని సమాచారం తెలుసుకొని వచ్చి అందరికీ తెలియజేస్తారు
- అందరినీ సమాన భావంతో చూడగలుగుతారు
- వ్యక్తిగత సమస్యలు, గ్రామ సమస్యలు తెలుసుకొని ఎక్కడికైనా వెళ్ళి పరిష్కారం చేస్తారు

పై లక్షణాలు ఉన్న కారణంగానే వీరు నాయకులు/ నాయకురాలుగా గుర్తింపబడ్డారు అని శిక్షకులకు స్పష్టంచేసి, పై లక్షణాలు ప్రతి ఒక్కరి లోనూ వుంటాయని, వాటిని పెంపొందించుకుంటే అప్పుడు ప్రతి ఒక్కరూ నాయకులు/ నాయకురాలు అవుతారు అని వారికి అవగాహన కలిగించాము.

**సభ్యులకు ఏ విధంగా ఉపయోగపడుతుంది:** నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడం వల్ల ఎవరైనా వేరొకరి మీద ఆధారపడి మోసపోకుండా ఉంటారు. తమ కాళ్ళమీదే ఆధారపడి ఎవరి జీవితాన్ని వారు జీవించగలుగుతారు.

**తొమ్మిదవ అంశం: ఆలోచనా విధానం**

(పద్ధతి: ఒక ఆట ద్వారా: ప్రసంగం ద్వారా, వీడియో ద్వారా)

**చర్చ:** ఆలోచనా విధానం అంటే ఏమిటి అనేది చర్చిస్తూ మెదడు ద్వారా మనసు ద్వారా చేసేవి ఆలోచన అన్నారు. అక్కడికి నీళ్ళతో సగం నిండిన ఒక జగ్గు తెచ్చి, దాని గురించి వివరించండి అని ఆడగగా, కొందరు సగం నీళ్ళు ఉన్నాయి అన్నారు, కొంతమంది సగం జగ్గు ఖాళీగా ఉంది అన్నారు. మరికొందరు జగ్గు గురించి చెప్పారు.

మరి ఒక వస్తువును అందరికీ చూపించినప్పుడు పలు రకాలుగా చూశారు. మరి ఇలా ఎందుకు ఒకే విషయాన్ని పలు రకాలుగా చెప్పారు, దీనికి కారణంగా మనము చూసే దృష్టిని బట్టి మన ఆలోచన ఉంటుంది. మంచి దృక్పథంతో ఉండి ప్రతి ఒక్కరూ గుణాత్మక ఆలోచన విధానాన్ని అవలంబించాలి అని తెలియచేయడమైనది.

**ఈ అంశం ఏవిధంగా ఉపయోగపడుతుంది :** ఏ పని చేసినా సానుకూల, ప్రతికూల దృక్పథాలు నిర్ణయించుకునే స్థాయికి ఎదుగుతూ అన్నీ సందర్భాలలో కూడా సానుకూల ఆలోచనలు చేయడం వారి జీవితాలకు అన్వయించుకొని మంచి జీవన విధానానికి ఉపయోగపడుతుంది.

ఈ ప్రాజెక్ట్‌లో 12 మూల స్తంభాలు చాలా ప్రధానమైనవి. ఈ మూల స్తంభాలని తెలుసుకొని వారి జీవితాలలో మార్పు తీసుకురావాలి అనే ఉద్దేశంతో ఈ శిక్షణా కార్యక్రమం రూపొందింది.


**(12 మూల స్తంభాల వివరాలు వచ్చే సంచికలో)**

■

# ఆజీవ ఎఫ్ పి సి ఆధ్వర్యంలో మినీ దాల్‌మిల్లు

– కె. నిమ్మయ్య

యాదగిరిగుట్ట మండలం చొల్లేరు గ్రామంలో నాబార్డ్ తెలంగాణా ప్రాంతీయ కార్యాలయం చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీమతి సుశీల, ఏపిమాస్ సిఇఓ, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ టి. చంద్రశేఖర్ రెడ్డి సంయుక్తంగా ఆజీవ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ ఆధ్వర్యంలో మినీ దాల్ మిల్లును (చిన్న పప్పు మిల్లు) ప్రారంభించారు. ఈ మినీ దాల్ మిల్లుకు షెడ్ నిర్మాణానికి 8 లక్షల రూపాయలు, యంత్ర సామాగ్రికి 7 లక్షల రూపాయలు మొత్తం 15 లక్షల ఖర్చు అయింది. ఈ ఖర్చును సభ్యుల వాటా ధనంతోపాటు, నాబార్డ్, ఏపిమాస్‌ల సహకారాన్ని పొందడమే కాకుండా, నాబ్ కిసాన్ సంస్థ నుండి 10 లక్షలు రుణం తీసుకోవడం జరిగింది.




ఈ కార్యక్రమానికి ఆజీవ బోర్డు సభ్యులు స్థానిక జడ్‌పిటిసి శ్రీమతి తోటకూరి అనురాధ, స్థానిక ఎంపిటిసి కుక్కలకొండ అరుణతోపాటు సర్పంచ్ తోటకూరి బీరయ్య పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో యింకా యాదగిరిగుట్ట మండల అధికారి శ్రీ ప్రభాకర్ రెడ్డి, ఏడిఏ శ్రీమతి పద్మావతి, ఆజీవ సిబ్బంది, బోర్డు సభ్యులు పాల్గొనడం విశేషం.

ముందుగా నాబార్డ్ సి.జి.ఎం శ్రీమతి సుశీల మినీ దాల్ మిల్లును పరిశీలించి చూశారు. ఆ తరువాత ఆజీవ కంపెనీ చేపట్టిన వ్యాపార వివరాలను అడిగి తెలుసుకున్నారు. వ్యాపారం ఎరువులు, ఫెర్టిలైజర్స్, విత్తనాలు, టార్పాలిన్ షీట్స్, విత్తనోత్పత్తి కార్యక్రమాలను గూర్చి అడిగి తెలుసుకున్నారు.

అనంతరం ఆజీవ కంపెనీ ఐదవ వార్షిక సర్వ సభ్య సమావేశం వంగపల్లి గ్రామంలోని రైతు వేదికలో జరిగింది. ఈ కార్యక్రమానికి కూడా నాబార్డ్ తెలంగాణ ప్రాంతీయ కార్యాలయం చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీమతి సుశీల ముఖ్య అతిథిగా పాల్గొనగా, ఏపిమాస్ సిఇఓ, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సిఎస్.రెడ్డితో పాటు పలువురు ప్రభుత్వ అధికారులు, ఆజీవ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ ఎస్. కిశోర్‌కుమార్ ప్రాజెక్టు ఆఫీసర్ జి.దివ్యశ్రీ గారు పాల్గొన్నారు.

జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి అనురాధ, ఉద్యానవన శాఖ అధికారి అన్నపూర్ణ గారు, ఏ.డి.ఏ శ్రీమతి పద్మావతి, మండల వ్యవసాయ అధికారి శ్రీ రాజేష్‌కుమార్, ఏ.ఈ.ఓ.లావణ్య గారు, కోరమండల్ సంస్థ నుండి డివిజనల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ భాస్కర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా, నాబార్డ్ డి.డి.ఎం శ్రీ సత్యనారాయణ, వినయ్‌కుమార్ గారు పాల్గొన్నారు.

ముందుగా శ్రీ కె.నిమ్మయ్య ఆజీవ కంపెనీ ముఖ్య

విశేషాలను క్లుప్తంగా వివరించి, అతిథులను వేదిక పైకి ఆహ్వానించారు.

ఆజీవ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఛైర్మన్ శ్రీమతి ఎల్లుబాయ్ గత ఐదు సంవత్సరాలు కొనసాగిన వ్యాపారాభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఆ తరువాత ఆజీవ సంస్థ సెక్రెటరీ శ్రీమతి కుక్కలకొండ స్వరూప సంస్థ ఆర్థిక ప్రగతి నివేదికను చదివి వినిపించారు.

ఈ సంవత్సర కాలంలో ఆజీవ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ గ్రాంట్లు, అమ్మకాల రూపంలో రూ. 28,39,687/– ఆదాయాన్ని సమకూర్చుకున్నది. ఇందులో ఏపిమాస్, నాబార్డ్ సంస్థలు కంపెనీ ప్రగతికై గ్రాంట్ల రూపంలో రూ. 11,08,090/- సమకూర్చాయి. కంపెనీ అమ్మకాల ద్వారా రూ 17,31,596– ఆదాయం సమకూర్చుకున్నది.

ఆర్థిక ప్రగతి నివేదిక అనంతరం డి.ఏ.ఓ అనురాధ గారు మాట్లాడుతూ ప్రాధాన్యం కోల్పోతున్న చిరుధాన్యాల పంటలను, వాటి ప్రాముఖ్యతను వివరించారు.

ఏడిఏ పద్మావతి గారు మాట్లాడుతూ యాదాద్రి జిల్లాలో ఆజీవా మహిళా రైతుఉత్పత్తిదారుల కంపెనీ, ధీశాలి మహిళా రైతు ఉత్పత్తిదారుల కంపెనీలు మహిళా రైతులతో సమర్ధ వంతంగా నడిపించడం మెచ్చుకోదగ్గ విషయమని అన్నారు.

ఉద్యానవన శాఖ అధికారిణి అన్నపూర్ణ గారు మాట్లాడుతూ ఆజీవ రైతు ఉత్పత్తులను చేపట్టి ఒక బ్రాందును తయారుచేసి మార్కెట్ లోకి తీసుకొని రావాలని సూచించారు.

ఆలేరు సి.డి.పి.ఓ చంద్రకళగారు చిరుధాన్యాల పోషక విలువలను వివరించారు. చిరుధాన్యాలను, కూరగాయలను అంతర పంటలుగా వ్యవసాయ భూమిలో పండించాలని సూచించారు.

కోరమండల్ ఫెర్టిలైజర్స్ ప్రతినిధి శ్రీ భాస్కర్ రెడ్డి ఆజీవ సంస్థ రైతుల శ్రేయస్సు కోసమై తమవంతు తోడ్పాటు అందిస్తామని సమావేశంలో హామీ యిచ్చారు.

శ్రీ సి.ఎస్.రెడ్డి మాట్లాడుతూ ఎఫ్.పి.ఓ అంటే ఒక వ్యాపార సంస్థ అని, అది రైతుల సంక్షేమం కోసమే పని చేస్తూ, సమిష్టిగా వ్యవసాయ పెట్టుబడులు, అమ్మకాలు చేపట్టి మధ్య దళారీ వ్యవస్థను అధిగమించి పని చేయాలని సూచించారు. ఎరువుల వ్యవసాయంతో పాటు వ్యాపార నైపుణ్యాలు తెలుసుకుంటూ, వ్యాపార పరిధిని పెంచాలని సూచించారు.

ముఖ్య అతిథి శ్రీమతి సుశీల గారు మాట్లాడుతూ, రైతు ఉత్పత్తిదారుల కంపెనీలు రైతుల కోసం పనిచేసే వ్యాపార సంస్థలని, పారదర్శకత్వంగా పని చేయడానికి వీటిని కంపెనీ చట్టం కింద రిజిస్టర్ చేయించుకున్నామని తెలిపారు. ఆజీవ లాంటి మహిళా కంపెనీలు ఇంకా ఎక్కువ సంఖ్యలో రావాలని సూచించారు. ఆజీవ అభిరుచి బ్రాండ్‌తో ఉత్పత్తులు రావాలని సూచించారు. ఆజీవ ఉత్పత్తులను రూరల్ మార్ట్ పథకం ద్వారా అమ్మటానికి సహకరిస్తామని తెలిపారు. భవిష్యత్తులో వ్యాపార పరిధిని పెంచుటకు తగిన సహాయాన్ని అందిస్తామని తెలిపారు. మహిళా రైతులతో ఇంత పెద్ద కార్యక్రమాన్ని చేపట్టిన పీస్ సంస్థను ప్రశంసిం చారు. కార్యక్రమంలో చిరుధాన్యాల ఉత్పత్తులను, విత్తనాలను ప్రత్యేకంగా ప్రదర్శించి, చిరుధాన్యాలతో చేసిన లడ్డూలను, రాగి జావను మధ్యాహ్న భోజనంలో చేర్పించడం జరిగింది. ■

## భిక్కనూరు సమాఖ్య పనితీరు భేష్

భిక్కనూరు సమాఖ్య పనితీరు బాగుందని తొమ్మిది రాష్ట్రాల ప్రతినిధులు ప్రశంసించారు. బుధవారం బిక్కనూరు సమాఖ్య బస్వాపూర్ మహిళ సంఘాన్ని ఏపీమాస్ ఆధ్వర్యంలో మహారాష్ట్ర, గుజరాత్, వెస్ట్ బెంగాల్, బీహార్, ఒడిస్సా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, చత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాష్ట్ర ప్రతినిధులు బృందం సందర్శించారు. సమాఖ్య పనితీరు, రుణాలు, రికార్డుల నమోదు తదితర విషయాలను సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డీఎం రమేష్, ఏపీమాస్ ప్రతినిధి శ్రీనివాస్, ఏపీఎం శ్రీనివాస్, ఏపీడీ మురళికృష్ణ, డీపీఎం రవీందర్‌రావు, డీఎంజీ రామచంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు. ■

# గ్రామాల్లో విస్తృతంగా అరబిందో సేవలు

**రైతుల ఆర్థికాభివృద్ధికి చేయూత ... ప్రభుత్వ స్కూళ్ళకు ఉచిత శుద్ధ జలం ... పాడి రైతులకు పశువైద్య శిబిరాలు**

పీలేరులో అరబిందో ఫార్మా ఫౌండేషన్, మహిళా అభివృద్ధి సొసైటీ, ఉద్యానశాఖ సంఘంగా 2018 డిశంబర్ 6న 10 మంది రైతులతో ప్రారంభమైంది. 700 మంది రైతులతో అభివృద్ధి చెందింది. దీంతో వివిధ కార్యకలపాల ద్వారా రైతుల ఆర్థికాభివృద్ధికి చేయూతనిస్తోంది. పీలేరు, కేవీపల్లె, కలికిరి మండలాల్లో 125 గ్రామాల్లో సేవలు అందిస్తున్నారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగుల మందులు, పాడి రైతులకు ఉచిత వైద్య శిబిరాలు, దాణా, గడ్డి విత్తనాలు, మహిళలకు పొట్టేళ్లు, కోళ్లు, ఆవులు పంపిణీ చేస్తూ అరబిందో ఫార్మ ఫౌండేషన్ రైతులకు పలు సేవలందిస్తోంది.

**ఆర్ ఓ ప్లాంట్ ద్వారా పాఠశాలలకు మంచినీరు**

పీలేరు మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆర్వో ప్లాంట్ ద్వారా మంచి నీరు సరఫరా చేస్తున్నారు. గత మూడు సంవత్సరాలుగా 22 ప్రభుత్వ పాఠశాలలు, 2 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 8 అంగన్ వాడీ కేంద్రాలు, ఒక ఆశ్రమానికి ప్రతిరోజూ ఉచితంగా శుద్ధ జలం సరఫరా చేస్తూ అరబిందో ఫౌండేషన్ చేయూతనిస్తోంది.

**పాడి రైతులకు ఉచిత వైద్య శిబిరాలు**

పీలేరు, కేవీపల్లె, కలికిరి మండలాల్లో ఎక్కువగా రైతులు పాడి ఆవుల పెంపకంతో జీవనాధారం కలిగి ఉన్నందున పశువులకు దాణా, పోషణకు గడ్డి విత్తనాలను ఫౌండేషన్ పంపిణీ చేసింది. దీంతో 125 మంది రైతులు లబ్ధి పొందారు. అలాగే 35 ఉచిత పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి 6946 పశువులకు చికిత్స అందించారు. ఎఫ్‌పివో సభ్యులకు శాస్త్రీయ పద్ధతిలో పశుపోషణ, వ్యాధుల నివారణ, పెరటితోట పెంపకంపై పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

**రైతు సంఘాలు బలోపేతం**

పీలేరు, కేవీపల్లి, కలికిరి మండలాల్లో ఏపీమాస్ కార్యక్రమాలు ప్రారంభించారు. 125 గ్రామాల్లోని రైతులను సంఘాలు ఏర్పాటు చేసి ప్రతి నెలా సమావేశాలు నిర్వహిస్తున్నారు. మండల స్థాయిలో పీలేరు వ్యవసాయ ఉత్పత్తిదారుల కమిటీ లిమిటెడ్ పేరుతో సంఘం నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది మార్చి నాటికి 688 మంది రైతులు సభ్యులుగా చేరారు. రైతులకు రాయితీలో ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు, ఎరువులు, నాణ్యమైన విత్తనాలు, పురుగుల మందులు అందిస్తూ తోడ్పాటునిస్తోంది.

సంఘాల ద్వారా సమిష్టి వ్యాపారంతో వచ్చే లాభాన్ని బోనస్ రూపంలో రైతులకు అందిస్తున్నారు. పీలేరులో రూ. 15 లక్షలతో కలెక్షన్ సెంటర్ మంజూరైంది. పంటలు నిల్వ ఉంచి దళారులు లేకుండా నేరుగా వ్యాపారం సౌకర్యం అందుబాటులోకి రానుంది.

**రైతుల అభివృద్ధే లక్ష్యం**

రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ ధ్యేయం. రైతు సంఘాలకు 70 శాతం రాయితీతో రూ. 15 లక్షలతో కలెక్షన్ సెంటర్ మంజూరైంది. రైతులు రూ. 3.75 లక్షలు చెల్లిస్తే సరిపోతుందని తెలిపారు. ఈ సెంటర్ ద్వారా రైతులు పండించిన పంటలు నిల్వ ఉంచుకుని డిమాండ్ ఉన్న ప్రాంతాలకు మార్కెటింగ్ చేస్తే లాభాలు గడించవచ్చు. రైతులు కూరగాయల సాగుపై దృష్టి సారించాలి.



*– పి. రవిచంద్ర బాబు, జిల్లా ఉద్యానశాఖ అధికారి*

**రైతుల సంఘాలు బలోపేతం చేస్తాం**

పీలేరు వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాన్ని మరింత బలోపేతం చేస్తాం. వెయ్యి మంది సభ్యులను పెంచడం,

# తెలంగాణకు 13 స్వచ్ఛ గ్రామీణ అవార్డులు

## స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ ర్యాంకింగ్‌లలో తెలంగాణకు దేశంలోనే మొదటి స్థానం

**తె**లంగాణ రాష్ట్రం స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ అవార్డుల్లో వివిధ కేటగిరీల్లో 13 అవార్డులు సొంతం చేసుకుంది. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఢిల్లీలోని విజ్ఞాన భవన్‌లో తాగునీరు, పారిశుద్ధ్య శాఖ, కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ దివస్ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ముతో పాటు కేంద్ర మంత్రులు శ్రీ గజేంద్రసింగ్ షెకావత్, శ్రీ గిరిరాజ్ సింగ్, శ్రీ ప్రహ్లాద్ సింగ్ పటేల్, శ్రీ బిశ్వేశ్వర్ తుడు హాజరయ్యారు. స్వచ్ఛ భారత్ గ్రామీణ మిషన్‌లో భాగంగా కేంద్రప్రభుత్వం రాష్ట్రాలకు, జిల్లాలకు, గ్రామ పంచాయతీలకు అవార్డులను ప్రకటించింది. ఇందులో తెలంగాణను 13 అవార్డులు వరించాయి. స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ ర్యాంకింగ్‌లలో అన్ని విభాగాల్లో కలిపి తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది.

పలు విభాగాల్లో దక్కిన రాష్ట్రస్థాయి అవార్డులను రాష్ట్రపతి చేతుల మీదుగా తెలంగాణ పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ ఎం హన్మంతరావు అందుకున్నారు. అత్యుత్తమ జిల్లాల విభాగంలో జగిత్యాల రెండో స్థానంలో నిలిచింది. నిజామాబాద్‌కు మూడో స్థానం దక్కింది. స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ (ఎస్ఎస్‌జీ) దక్షిణ భారత ఓవరాల్ విభాగంలో (సౌత్ జోన్ ర్యాంకింగ్స్) రెండో స్థానంలో నిజామాబాద్, మూడో స్థానంలో భద్రాద్రి కొత్తగూడెం నిలిచాయి. స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ ర్యాంకింగ్ లతో పాటు, వాల్ పెయింటింగ్, బహిరంగ మలవిసర్జన రహిత (ఓడీఎఫ్), వ్యర్థాల నిర్వహణ, గోబర్ ధన్, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ వంటి కేటగిరీల్లో అవార్డులు వరించాయి. షార్ట్ ఫిలిం విభాగంలో ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం నూకాలంపాడు గ్రామం ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది.

ఈ అవార్డులను తెలంగాణ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక కమిషనర్ వీఎస్ఎన్‌వీ ప్రసాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనిరుధ్, జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి, నిజామాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చిత్రా మిశ్రా, స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) డైరెక్టర్ సి.సురేష్‌బాబు, నూకలంపాడు సర్పంచ్ శేషగిరిరావు అందుకున్నారు. ■

---



ఇందులో మహిళా రైతులకు ప్రాధాన్యత ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకున్నాం. రాయితీతో రైతులకు విత్తనాలు, ఎరువులు, యంత్ర పరికరాలు ఒకే స్థలంలో అన్ని సేవలు పొందే విధంగా కృషి చేస్తాం.

*–డాక్టర్ భార్గవి,ఏపీమాస్ ప్రాజెక్ట్ మేనేజర్*

**రైతులకు లాభం చేకూరుతోంది...**

సమష్టి వ్యవసాయం, వ్యాపారం చేయడం ద్వారా రైతులకు లాభం చేకూరుతోంది. దళారీ వ్యవస్థకు చెక్ పెట్టి వచ్చే పంటలు విక్రయించడం ద్వారా వచ్చే లాభాన్ని రైతులకు బోనస్ రూపంలో అందుతోంది. అలాగే ఫౌండేషన్ ద్వారా సూచనలు, సలహాలు పాటించి నూతన వ్యవసాయ విధానాలతో రైతులకు లబ్ది చేకూరుతోంది.



*– సహదేవరెడ్డి,*

*రైతు ఉత్పత్తిదారుల సంఘం డైరెక్టర్, కలికిరి*

■

# ఉత్సాహంగా ధీశాలి ఎఫ్ పి సి 5వ వార్షికోత్సవం!

ధీశాలి రైతు మహిళా ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ 5వ వార్షికోత్సవం 23.09.2022 నాడు చీకటిమామిడి రైతు వేదికలో ఘనంగా జరిగింది.

ఈ వార్షిక మహాసభకు ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ పమేలాసత్పతి గారు, ప్రత్యేక అతిధిగా కళామణిగారు (కన్సల్టెంట్ – ఏపిమాస్), వినయ్ కుమార్ గారు (నాబార్డ్ డి.డి.యం), అతిధులుగా అనురాధ గారు (డి ఎ.ఓ ), పద్మావతి గారు (ఎ.డి.ఎ), అన్నపూర్ణ గారు (డి హెచ్ , ఎస్.ఓ), సరిత గారు (ఎం.పి.డి.ఓ ), డి.విజయలక్ష్మి గారు (జి.ఎం. ఎం – ప్రెసిడెంట్), కె.నిమ్మయ్య (పీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్), సుధా ముళ్ళపూడి గారు (అభిహర కంపెనీ),దివ్యశ్రీ గారు (ప్రాజెక్ట్ ఆఫీసర్), పద్మ ప్రియ గారు (ఏ ఓ), ధీశాలి డైరెక్టర్లు జి. సుజాత గారు, కె.వరలక్ష్మి గారు, ఈ.ఈశ్వరమ్మ గారు, బి.అండాలు గారు, ఎం. చంద్రకళ, గారు 208 మంది మహిళా రైతులు, ఆశ, అంగన్‌వాడి ప్రతినిధులు, ధీశాలి సి.ఈ.ఓ శ్రీ డి.హరిలాల్ పాల్గొన్నారు.

కార్యక్రమం ఎజెండా వారీగా సభ్యుల నమోదు, వార్షిక నివేదిక పంపిణీ, సీఈఓ పరిచయం, బి ఓ డి ఆహ్వానం, అతిధుల ఆహ్వానం, జ్యోతి ప్రజ్వలన, ప్రార్ధన గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. బి ఓ డి ఎం. చంద్రకళ, ఈ.ఈశ్వరమ్మ వార్షిక నివేదికను చదివి వినిపించారు. తరువాత సభ్యులు వార్షిక నివేదికకు తమ ఆమోదాన్ని తెలిపారు. ధీశాలి సీఈఓ డి.హరిలాల్ మొదటగా బి ఓ డి ప్రమాణ స్వీకారం, తరువాత సభ్యుల ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ వేదికను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ పమేలాసత్పతి గారు మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను పండించి లాభాలు పొందాలని, వ్యవసాయాన్ని వ్యాపారంలాగా చేస్తేనే అధిక లాభాలు గడించవచ్చని తెలిపారు. కొత్తరకం ఉత్పత్తులపై దృష్టి సారించాలని, మిశ్రమ పంటల సాగును పెంచాలని సూచించారు.

మహిళలను చైతన్య పరిచి, ఏకతాటిపై నడిపించడం గొప్ప విషయమని, ఒకే వేదిక మీద 200 మంది మహిళా రైతులను చూడడం చాలా సంతోషంగా ఉందని, ఈ వేదికను ఏర్పాటు చేసిన గ్రామీణ మహిళా మండలి అధ్యక్షురాలు డి.విజయలక్ష్మిని కలెక్టర్ గారు అభినందించారు.

కళామణి గారు మాట్లాడుతూ, ఏ ఇ ఐ ఎన్ , ఏపిమాస్ సంస్థలు ధీశాలి ఎఫ్‌పిఓని ప్రమోట్ చేశాయని, నాలుగు సంవత్సరాల నుండి అడ్మినిస్ట్రేషన్ ఖర్చులు, వ్యాపార అభివృద్ధి కొరకు 5,80,000/– వ్యాన్ కొనుగోలుకు ఇచ్చామని, అన్నిరకాల శిక్షణలు (బిఓడి విధులు–బాధ్యతలు, సుస్థిర వ్యవసాయం, బుక్ కీపింగ్, లీగల్ కంప్లైయెన్స్, వ్యాపార ప్రణాళిక) వంటి కార్యక్రమాలు, ఎక్స్‌పోజర్ విజిట్స్ మొదలైన వాటిని 'ఆజీవ ప్రాజెక్టు'లో భాగంగా ధీశాలి ఎఫ్‌పిఓకు సహకారిస్తామన్నారు.

విలువ జోడింపు కొరకు సోలార్ డ్రైయర్స్, కూరగాయల ప్రాసెసింగ్ సెంటర్, కోల్డ్ స్టోరేజ్ వంటి సదుపాయాలను ఎఫ్‌పిఓకు అందిస్తున్నామని తెలిపారు. నాబార్డ్ డి.డి.యం వినయ్‌కుమార్ గారు మాట్లాడుతూ, నాబార్డ్ తరవున ఈక్విటీ గ్రాంటుగా 5,00,000/– రూపాయలను, రూరల్ మార్ట్ క్రింద మరో 5,00,000/– రూపాయలను ధీశాలి ఎఫ్‌పిఓకు గ్రాంటుగా అందించినట్టు తెలిపారు.

ధీశాలి ఎఫ్‌పిఓ యాదాద్రి–భువనగిరి జిల్లాలో ఒక క్రియాశీలమైన ఎఫ్‌పిఓగా చాలా చురుకుదనంతో పని చేస్తున్నదని అభినందించారు. మహాసభకు హాజరైన ముఖ్య అతిధులకు, అధికారులకు ధీశాలి ఎఫ్‌పిసి తరుపున రూరల్ బొకేలు అందించి, శాలువలతో సన్మానించారు.

మహాసభకు హాజరైన వారందరికి పేరుపేరున ధీశాలి ఎఫ్‌పిఓ తరపున యం. చంద్రకళ (బిఓడి) ధన్యవాదాలు తెలుపుతూ, సమావేశాన్ని ముగించారు.

■

పర్వతాలను , మహా సముద్రాలను జయించడం కాదు ; ముందు నిన్ను నీవు జయించు

# చిత్తూరుజిల్లా ఎఫ్ పి ఓల ప్రతినిధుల మహారాష్ట్ర పర్యటన





**ఉ**మ్మడి చిత్తూరు జిల్లాలోని ఆరు ఎఫ్ పి ఓల (వి కోట, కలికిరి, వాల్మీకిపురం, కురబలకోట, రామసముద్రం, మర్యాదరామన్నపట్నం) ప్రతినిధులు, ఏపిమాస్ ప్రతినిధులు మొత్తం 14 మందితోకూడిన బృందం సెప్టెంబర్ 27–అక్టోబర్ 3 వ తేదీ మధ్య వారంరోజులపాటు మహారాష్ట్రలో అవగాహన పర్యటన జరిపింది. ఈ బృందంలో నలుగురు ఎఫ్ పి ఓల పాలకవర్గసభ్యులు, ఇద్దరు సి ఇ ఓలు, ఆరుగురు ఏపిమాస్ సిబ్బంది వున్నారు. మహారాష్ట్రలోని ఎంపికచేసిన ఎఫ్ పి ఓల నిర్వహణ తీరుతెన్నులను, వ్యాపార కార్య కలాపాలను పరిశీలించడం, వ్యవసాయంలో వారు అనుసరిస్తున్న వినూత్న సాంకేతిక ప్రక్రియల గురించి తెలుసుకోవడం, పశుదాణా తయారీ పద్ధతులపై అవగాహన పెంచుకోవడం ఈ పర్యటన ముఖ్య లక్ష్యాలు.



ఈ బృందం మొదటిరోజున సిన్నార్‌లో యువమిత్ర సంస్థ ఏర్పాటుచేసిన జమ్నాడి ఎఫ్ పి ఓను సందర్శించింది. ఆ ఎఫ్ పి ఓ పాలకవర్గ సభ్యులతో సమావేశమై వారి నిర్వహణలోని ముఖ్యాంశాలను గమనించిన బృందం, వారు ఏర్పాటుచేసిన నూనె మిల్లును సందర్శించింది. ఈ నూనె మిల్లులో వేరుశనగ నూనె, నువ్వులనూనె, సఫోలా నూనెలను ఉత్పత్తి చేస్తున్నారు.

అదే రోజు వీరు దేవాండి ఎఫ్ పి ఓను కూడా సందర్శించారు. అనంతరం సావిత్రీబాయ్ పూలే 'మేకల పెంపకం ఎఫ్ పి ఓ'ను సందర్శించి మేకలపెంపకంలోని మెళకువలను వీరు తెలుసుకున్నారు. ఈ ఎఫ్ పి ఓ వారు మేక పాల కేంద్రాన్ని ఏర్పాటుచేసుకుని, కిందటి ఏడాది 1.5 కోట్ల విలువైన పాల వ్యాపారం సాగించారు.

ఆ తర్వాత ఈ బృందం సభ్యులు చిన్నపాటి పొలంలో మిక్కిలి విలువైన పలు కూరగాయలను పండిస్తున్న వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ రైతు బ్రకోలి, రంగుల కాప్సికం, చైనీస్ క్యాబేజి, సెలెరీ, ఐస్‌బెర్గ్ వంటి ప్రత్యేకమైన కాయగూరలను పండించే విధానాన్ని పరిశీలించారు.

రెండవరోజున సహ్యాద్రి వ్యవసాయ క్షేత్రాన్ని వీరు సందర్శించి గ్రేడింగ్, సార్టింగ్, కడగడం, ప్యాకింగ్ చేసే ప్రాథమిక ప్రాసెసింగ్ యూనిట్‌ను పరిశీలించారు. మూడవరోజున సిన్నార్ నుంచి బారామతికి ప్రయాణంలో గడిపిన ఈ బృందం నాల్గవ రోజున బారామతి కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించింది.

ఇంకా ఈ పర్యటనలో వీరు పాలీహౌస్‌ను, చేపల చెరువును, కోళ్ళు, గొర్రెల పెంపకం కేంద్రాలను, పాడి కేంద్రాన్ని, పశుదాణా యూనిట్‌ను, మరికొన్ని యితర విశేషాంశాలను సందర్శించారు. ఈ పర్యటనలో వీరు ఎఫ్ పిఓలకు అవసరమైన ఎన్నో విశేషాంశాలపై అవగాహన పెంపొందించుకున్నారు.

ఈ బృందంలో వి కోట, కలికిరి, వాల్మీకిపురం, కురబలకోట ఎఫ్ పి ఓల పాలకవర్గ సభ్యులు శ్రీ ఎన్ వి సుధాకరరెడ్డి, శ్రీ వి. సుధాకరరెడ్డి, బి.సంధ్యశ్రీ, సుభాషిణి, రామసముద్రం ఎఫ్ పి ఓ సి ఇ ఓ వి. అంబిక, మర్యాదరామన్న పట్నం ఎఫ్ పి ఓ సి ఇ ఓ ఆర్ భార్గవి, ఆరుగురు ఏపిమాస్ సిబ్బంది పాల్గొన్నారు. ■

శ్రమించే వారికే దైవ సహాయం లభిస్తుంది, ఇది నిగ్గు తేలిన నిజం

# ఆహార రంగంలో కొత్త ఆలోచనలపై ఇర్మా శిక్షణ

– అనూష, గోపాలరాజు



గుజరాత్ రాష్ట్రం ఆనంద్ జిల్లా ఆనంద్‌లోని 'ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ రూరల్ మేనేజ్‌మెంట్' (ఐఆర్ఎంఎ) లో 2022 అక్టోబర్ 13 నుండి 15 వరకు 'ఆహార రంగంలో సుస్థిరాభివృద్ధిదాయక ప్రక్రియల మెరుగైన నిర్వహణ: మార్పు చేర్పుల ఆలోచనలు' (మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ఆన్ సిస్టమ్స్ థింకింగ్ ఫర్ మేనేజింగ్ సస్టెయినబుల్ ట్రాన్సిషన్స్: థాట్ ఫర్ ఫుడ్ ) అనే అంశంపై మూడురోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ఏపీమాస్ నుండి నలుగురు ప్రతినిధులు (అనూష, గోపాల రాజు, చందన్ కుమార్, మనీంద్రనాద్ ఉపాధ్యాయ్), మురగప్పచెట్టియార్ రీసెర్చ్ సెంటర్ – చెన్నై, ఆగాఖాన్ ఫౌండేషన్, అమూల్, యన్.డి.డి.బి., వాసన్ సంస్థల నుండి 15 మంది అభ్యాసకులు హాజరయ్యారు. ప్రధాన సౌలభ్య కర్తగా ప్రొఫెసర్ శ్రీ శంభుప్రసాద్, సహ సౌలభ్యకర్తగా సోక్రటస్ కు సంస్థకు చెందిన శ్రీ అరవింద్ నిర్వహించారు.

**మహిమా నది రైతు సహకార సంఘం మహిమ !**

మొదటి రోజున మొదటగా ఆనంద్ రాష్ట్రం గంభీర గ్రామంలోని 'మహిమా నది రైతు సహకార సంఘం' సభ్యులైన సన్నకారు, చిన్నకారు రైతులు, ఎలాంటి నీటి సౌకర్యం, ఆర్థిక సౌకర్యం లేనివారు,కొంతమంది మధ్య, పెద్ద రైతులతో కలసి పరస్పర సహకారంతో తక్కువ పెట్టుబడితో ఏవిధంగా వ్యవసాయాభివృద్ధి సాధించారో తెలిపే కేస్‌స్టడీని అభ్యాసకులతో సిములేషన్ పద్ధతిలో వివరించారు.

**ప్రకృతి వ్యవసాయం**

మనదేశంలో, ఇతర దేశాలలో ప్రకృతి వ్యవసాయ విధానం విస్తరణ తీరు తెన్నుల గురించి, అనుసరిస్తున్న వివిధ పద్ధతుల గురించి ఈ కార్యక్రమంలో అవగాహన కలిగించారు.

ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర ప్రభుత్వ నిర్వహణలోని 'రైతు సాధికారతా సంస్థ' ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతస్థాయిలో చేపడుతున్న విషయం ఈ సందర్భంగా ప్రస్తావనకు వచ్చింది. వివిధ ప్రదేశాలలో, వివిధ సంస్థలు, వివిధ పద్ధతులలో సుస్థిర వ్యవసాయాన్ని అమలు చేస్తున్న ఉదాహరణలను వివరించారు. ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన వివిధ పద్దతులపై అవగాహన కలిగించడమే ఈ శిక్షణ సారాంశం.

సూర్యోదయం అవకాశాలను అందిస్తుంది, సూర్యాస్తమయం ఆ అవకాశాలను ఏంచేశావని నిలదీస్తుంది

అభ్యాసకులను నాలుగు గ్రూపులుగా విభజించి, ఎస్ డబ్ల్యు ఓ టి (బలాలు, బలహీనతలు, అవకాశాలు, అవరోధాలు) అనే సుప్రసిద్ధ విశ్లేషణ పద్ధతి ద్వారా నేరేటివ్ లెవెల్, సిస్టమ్స్ లెవెల్ , ప్రాక్టీస్ లెవెల్ అనే మూడు అంశాల ప్రాతిపదికగా , ఒక్కొక్క అంశంలోని బలాలు, బలహీనతలను చర్చిస్తూ, ఈ విశ్లేషణ సాగింది. మొదటి రోజున … నేను, రెండవ రోజున … నేను – మీరు, మూడవ రోజున … మీరు – మనం అనే భావనతో అభ్యాసకులతో వివిధ పద్ధతులలో ఈ విశ్లేషణను నిర్వహించారు.

**ప్రకృతి వ్యవసాయంపై చర్చ**

**1.1. బలాలు – నేరేటివ్ లెవల్:**

- ఆరోగ్యం – ఆదాయం పెంపొందుతుంది
- సబ్సిడీల వంటి వివిధ ప్రోత్సాహకాలు పొందవచ్చు
- భూసార నాణ్యతను, నీటి నాణ్యతను పెంపొందించ వచ్చు. భూమిలో నత్రజని స్థాయిని పెంపొందించవచ్చు పంట సంరక్షణ, జీవావరణ పరిరక్షణ చేయవచ్చు.
- జీవవైవిధ్యాన్ని సంరక్షించవచ్చు, బహుళ పంటలను, పండించవచ్చు
- ఆర్థిక లబ్ధి మెరుగై, ఉపాధి అవకాశాలు పెరిగి, వలసలు తగ్గుతాయి
- ముఖ్యంగా సన్నకారు, చిన్నకారు, కౌలు రైతులు, మహిళా రైతులు, సామాజికంగా వెనుకబడ్డవారు ఆర్థికంగా నిలదొక్కుకుంటారు.
- ప్రకృతి వ్యవసాయం – ఉజ్వల భవిష్యత్ రంగం కావచ్చు

**1.2. బలాలు – సిస్టమ్ లెవల్**

- ప్రకృతి వ్యవసాయ పద్ధతులను నేర్చుకోవడానికి నమూనాలు ఉన్నాయి
- తక్కువపెట్టుబడికి తగిన యంత్ర పరికరాలు వుంటాయి
- వ్యవసాయ ఉత్పత్తుల విలువ జోడింపు

**1.3. బలాలు – ప్రాక్టీస్ లెవల్**

- అనేకమంది రైతులు ఆసక్తిగా వుండడం
- పంట దిగుబడి పెరగడం, అనేక పంట రకాలు వుండడం.
- బహుళ అంచెల పంటల పెంపకం, చిన్న కమతాలలో కూడా వ్యవసాయం చేయడం, వివిధ పంటల ద్వారా ఆదాయం, పంట ఉత్పాదకాలపై తక్కువ పెట్టుబడి, పోషకాహారం పెరగడం.

**2.1. బలహీనతలు –నేరేటివ్ లెవల్**

- ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఒక వృత్తిగా, జీవనాధారంగా పాటించడానికి యువ రైతులు ముందుకు రావడంలేదు
- వినూత్న వ్యవసాయ పద్ధతులపై, మెళకువలపై దృష్టి పెట్టడం లేదు
- ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన లేకపోవడం, నష్టభయాల కారణంగా ఆసక్తి చూపకపోవడం
- తక్కువ ధరకే ఆహార పదార్థాలు లబిస్తుండంతో ప్రకృతి వ్యవసాయ ఆహారపదార్థాలపై ఆసక్తి తగ్గడం
- ప్రకృతి వ్యవసాయ ఆహార పదార్థాలపై నమ్మకం సన్నగిలింది, సరిపడినంత లభించకపోవడం వలన ప్రాధాన్యత తగ్గింది.

**2.2. బలహీనతలు – సిస్టెమ్ లెవల్**

- ప్రకృతి వ్యవసాయ విధానాలను ప్రభుత్వాలు అంతగా ప్రోత్సహించకపోవడం,
- కౌలు రైతులను పరిగణనలోకి తీసుకోకపోవడం
- ప్రభుత్వ రాయితీలు అందరు ప్రకృతి వ్యవసాయ రైతులకు అందకపోవడం,
- తగినంత బడ్జెట్ కేటాయించకపోవడం
- ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై , సంప్రదాయ వ్యవసాయ పద్ధతులపై , ఎరువుల వాడకంపై ప్రభుత్వం విరుద్ధమైన అభిప్రాయాలను వ్యక్తంచేస్తుండడం
- ఎక్కువమంది కూలీల అవసరంతో పెట్టుబడుల ఖర్చు పెరగడం
- స్వచ్ఛంద సంస్థలు గ్రాంటు ఉన్నంత వరకే సహకరించడం, ప్రభుత్వ సహకారం లేకపోవడం

- ఇన్సూరెన్స్, సబ్సిడీలు, బ్యాంకు ఋణాల వంటి ఇతర సహకారం లేకపోవడం
- ప్రకృతి వ్యవసాయంలో మహిళా రైతులకు ప్రాధాన్యత వున్నా, భూమి పత్రాలు, ఋణాలు పురుషుల పేరుతోనే వుంటుండడం
- ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో పండించిన ఆహార పదార్థాలకు సేకరణ, విలువ జోడింపు లేకపోవడం
- భూసార నాణ్యత గూర్చి, ఆహార పదార్థాలలోని పోషకాల గూర్చి, పాడి, దాని అనుబంధ విలువల గూర్చి సరైన సమాచారం, అధ్యయనం లేకపోవడం,
- అధ్యయనంలో, విస్తరణలో రైతులు పాల్గొనకపోవడం

**2.3. బలహీనతలు – ప్రాక్టీస్ లెవల్**

- ప్రకృతి వ్యవసాయం కన్నా సంప్రదాయ వ్యవసాయంలో దిగుబడి ఎక్కువుగా ఉండడం
- నేర్చుకోవడానికి, ఫలితాలు సాధించడానికి ఎక్కువ సమయం పడుతుండడం
- శ్రమ, కష్టం అధికం ..సులభమైన మార్గాలు లేకపోవడం
- బహుళ పంటలను ఒక్కసారిగా కోతకోయడానికి వీలుకాకపోవడం

**3.1. అవకాశాలు – నెరేటివ్ లెవల్:**

- ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అంతర్జాతీయ స్థాయిలో చర్చలు తీర్మానాలు జరగాలి
- కింది నుండి పైకి అనే పద్ధతిలో వ్యవసాయ విధానాలు ఉండాలి
- చక్కని ప్రణాళికతో సామాజిక వనరులను సక్రమంగా వినియోగించాలి
- ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రధాన వ్యవసాయరంగంలోకి తీసుకురావాలి
- ప్రకృతి వ్యవసాయ పద్ధతులను వ్యాపార రంగంగా మార్చే అవకాశాలపై రైతులకు అవగాహన కల్పించాలి
- నీటికొరతలో, కరువులో అనుసరించవలసిన పద్దతులపై అవగాహన కల్పించాలి
- ప్రకృతి వ్యవసాయ ఆహార పదార్థాలలోని పోషకాహారం, వ్యాధినిరోధక శక్తి వంటి వాటిపై వినియోగదారులలో అవగాహన కల్పించి, గిరాకీ పెంచడం
- ప్రముఖుల ఆహార విధానాలలో మార్పువస్తే వినియోగదారులలో మార్పు వస్తుంది
- వినియోగదారులలో మార్పుకు యువతకు ప్రోత్సాహం
- విద్యార్థుల ద్వారా ప్రకృతి వ్యవసాయ పద్దతులను రెట్టింపు చేయడం

**3.2. అవకాశాలు – సిస్టెమ్ లెవల్**

- ప్రకృతి వ్యవసాయ ఆహార పదార్థాలలోని వ్యాధి నిరోధక శక్తి, ఖనిజాలు, విటమిన్స్, పోషక విలువల విశేషాలను అధ్యయనం చేయాలి
- ప్రకృతి వ్యవసాయ పద్దతులలో దిగుబడుల పెంపుపై మరింతగా పరిశోధనలు జరగాలి.
- సహకార సంఘాల ద్వారా మార్కెటింగ్‌కు, విలువ జోడింపునకు సాంకేతిక పరిష్కారాలు చూపాలి
- ప్రకృతి వ్యవసాయ రైతులకు కూడా సేంద్రియ ధ్రువపత్రాలు యివ్వాలి
- వినియోగదారులు డిజిటల్ మార్కెటింగ్ పై అవగాహన పొందాలి
- ప్రచార మాధ్యమాలలో మార్కెటింగ్‌పై ప్రచారం జరగాలి
- ప్రభుత్వ ,ప్రభుత్వేతర సంస్థల ద్వారా రైతు నుండి వినియోగదారుని వరకు అనుసంధానం జరగాలి

**3.3. అవకాశాలు – ప్రాక్టీస్ లెవల్**

- ప్రకృతి వ్యవసాయ పద్దతులు, ఆహార పంటల గూర్చి పత్రికల ద్వారా, సామాజిక మాధ్యమాల ద్వారా, యూట్యూబ్, దృశ్య శ్రవణ ప్రసార మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించాలి
- పెద్ద రైతులను సాగుకు ప్రోత్సహించాలి
- పండించే రైతు కూడా వినియోగదారుగా మారాలి. రసాయనిక ఎరువుల, పురుగు మందుల విక్రేతలు ప్రకృతి

వ్యవసాయ ఉత్పత్తులకారకాలను (ఇన్ పుట్) విక్రయించేటట్లు ప్రోత్సహించాలి

- కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా రైతుల పొలాలలో డెమో ప్లాట్స్ ప్రారంభించాలి
- రైతు నుండి రైతుకు సహకారం, రైతు సంఘాల ద్వారా విస్తరణ జరగాలి

**4.1. అవరోధాలు (భయాలు) – నెరేటివ్ లెవల్**

- ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో గ్రామీణ ప్రాంతంలో తీవ్రమైన విషమ పరిస్థితి ఏర్పడవచ్చు
- వాతావరణ పరిస్థితులలో మార్పుల వలన ఇబ్బంది
- భవిష్యత్తులో మెరుగైన వ్యవసాయ విధానాలు చేపట్టలేకపోవచ్చు
- ప్రకృతి వ్యవసాయానికి కొన్ని పరిమితులు ఏర్పడవచ్చు

**4.2. అవరోధాలు (భయాలు) – సిస్టెమ్ లెవల్:**

- అవసరాలకు మించి సాంకేతికత ప్రారంభించవచ్చు
- రైతులకంటే ప్రోత్సాహక సంస్థల ప్రాధాన్యం పెరగవచ్చు
- రసాయనిక ఎరువుల పరిశ్రమల జోక్యం పెరగవచ్చు
- కృషి విజ్ఞాన కేంద్రాలు, ఐకార్ వంటి సంస్థలు ప్రకృతి వ్యవసాయకంటే సంప్రదాయ వ్యవసాయంపై మొగ్గు చూపవచ్చు
- ప్రోత్సాహక సంస్థలకు ప్రకృతి వ్యవసాయం పైన తప్ప అనుబంధ అంశాలపై ఆశక్తి ఉండదు

**4.3. అవరోధాలు (భయాలు) – ప్రాక్టీస్ లెవల్**

- సంప్రదాయ వ్యవసాయం , ప్రకృతి వ్యవసాయంలో దేనిలో ఎక్కువ లాభం వుంటే దానిని మాత్రమే రైతులు కోరుకుంటారు.
- వివిధ వర్గాల (ఉత్పత్తిదారులు – వినియోగదారులు) ఆలోచనలు వివిధ రకాలుగా వుండవచ్చు
- వినియోగదారులు, ఉత్పత్తిదారులు పరిమితమైన అవగాహన కలిగి ఉంటారు
- సబ్సిడీలపై ఆధారపడేవారు ప్రకృతి వ్యవసాయం చేయడం కష్టమవుతుంది.

**వివిధ శిక్షణలకు ఐదు నమూనాలు**

వీటితో పాటు వివిధ రకాల శిక్షణలకు ఉపయోగపడే ఐదు నమూనాలను గురించి కూడా ఈ కార్యక్రమంలో వివరించారు. అవి :

- **పవర్ మ్యాప్ ఎక్సర్‌సైజ్ :**

ఒక విషయాన్ని ఎక్కువగా, తక్కువగా ప్రభావితం చేసే అంశాలు ; బలంగా వ్యతిరేకించే అంశాలు, బలంగా సహకరించే అంశాలు ఉంటాయి. తక్కువ ప్రభావిత అంశాలను ఎక్కువ ప్రభావితంగా, బలంగా వ్యతిరేకించే అంశాలను, బలంగా సహకరించే అంశాలుగా ఏవిధంగా మలచుకోవాలి అనే అవకాశాలను తెలియజేయడమే ఈ పవర్‌మ్యాప్ ఎక్సర్‌సైజ్ ఉద్దేశం.

- **సిస్టమ్స్ డయాగ్రమ్ :**
  ఒక కార్యక్రమం చేయడానికి ఎలాంటి పద్ధతులు ఉంటాయి, కార్యక్రమాలు, సంస్థలు, స్వరూపం, వివిధ వనరులు, మార్పులు, విధానాలు వంటివి వివిధ డయాగ్రమ్ రూపంలో చూపించడం, విశ్లేషించడం.
- **ఐస్‌బర్గ్ మోడల్:**
  పైకి కనబడే సమస్య చిన్నదే కావచ్చు కానీ దానికి అసలు కారణాలు చాలా జటిలమైనవి కావచ్చు. దానికి గల కారణాలను విశ్లేషించాలి. దానికి పరిష్కార మార్గాలు ఏమిటో కనుక్కోవాలి.
- **హీరోస్ జర్నీ :**
  ఎన్ని అవాంతరాలు ఎదురైన, ఆటంకాలు ఎదురైన, క్లిష్టపరిస్థితులలో నుండి సినిమా హీరో ఏవిధంగా అనుకున్న లక్ష్యాలను సాధిస్తాడో మనముందున్న లక్ష్యాలకు ఎదురైన ఆటంకాలను అధిగమించి అనుకున్న లక్ష్యాలను సాధించాలి అనే విషయాలపై వివిధ గ్రూపుల వారు వివరించారు.
- **త్రీ హారైజన్స్ ఆఫ్ గ్రోత్ :** ఇప్పటివరకు ఎలా అభివృద్ధి జరిగింది, ఇప్పుడు ఎలా ఉంది, భవిష్యత్ అభివృద్ధి చెందడానికి ఎలాంటి అవకాశాలు ఉన్నాయి అని విశ్లేషించడమే ఈ ఎక్సర్‌సైజ్ ఉద్దేశ్యం. ■

# తెలంగాణాలో పండుగలా ఎఫ్ పి ఓల మహాసభలు

– జె. మురళి

తెలంగాణ ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వ సిఎస్ఎస్ 10 కె ఎఫ్‌పిఓ పథకం కింద నాబార్డు , ఎస్ఎఫ్ఎసి సంస్థల ఆర్థిక సహకారంతో బాసర్, ఆదిలాబాద్ రూరల్, ఇచ్చోడ, సిరికొండ, నార్నూర్, ఆసిఫాబాద్ , సిర్పూర్ (ఉ) మండలాలలో గత సంవత్సరం రైతు ఉత్పత్తిదారుల కంపెనీలు ఏపిమాస్ ద్వారా ఏర్పాటయ్యాయి. కంపెనీ చట్టంప్రకారం సభ్యులలో జవాబుదారీతనం పెంపొందించడంలో భాగంగా అక్టోబర్ 14 నుండి 30వ తేదీ వరకు వార్షిక మహాసభలు జరిగాయి. ఈ సమావేశాలలో ముఖ్యమైన అంశాలు :

- అధ్యక్షులచే సభ్యులకు, బోర్డు సభ్యులకు , అతిథులకు స్వాగతం ▸ 2021–22 వార్షిక ప్రగతి నివేదిక సమర్పణ – ఆమోదం ▸ వార్షిక ఆడిట్ నివేదిక , లెక్కల సమర్పణ – ఆమోదం ▸ 2022 –23 సంవత్సరానికి వార్షిక కార్యాచరణ ప్రణాళిక , బడ్జెట్ సమర్పణ – ఆమోదం ▸ ఆడిటర్ నియామకం ▸ పాలక వర్గ సభ్యుల ఎన్నిక, ప్రమాణ స్వీకారం

**ఎఫ్.పి.ఓల వారీగా వార్షిక మహాసభ వివరాలు**

| క్ర.స. | ఉత్పత్తిదారుల సంస్థ | మండలం | వార్షిక మహాసభ తేదీ | మొత్తం సభ్యులు | | హాజరైన సభ్యులు | | ఎన్నికలు |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | మ | మొత్తం | మ | మొత్తం | |
| 1. | భూసంపద ఎఫ్‌పిసిఎల్ | నార్నూర్ | 14 సెప్టెంబరు | 77 | 305 | 30 | 120 | జరిగినవి |
| 2. | ఆదివాసి గిరిజన రైతు పి.సి.ఎల్. | సిర్పూర్ (ఉ) | 23 సెప్టెంబరు | 24 | 200 | 20 | 143 | జరిగినవి |
| 3. | ఉద్వల రైతు పి.సి.ఎల్. | ఆసిఫాబాద్ | 24 సెప్టెంబరు | 25 | 157 | 20 | 83 | జరిగినవి |
| 4. | సిరికొండ సిరిసంపద ఎఫ్.పి.సి.ఎల్ | సిరికొండ | 26 సెప్టెంబరు | 31 | 219 | 15 | 85 | జరిగినవి |
| 5. | రైతుబిడ్డ పి.సి.ఎల్ | ఇచ్చోడ | 27సెప్టెంబరు | 31 | 205 | 6 | 93 | జరిగినవి |
| 6. | రైతు సాధికారత పి.సి.ఎల్ | ఆదిలాబాద్ గ్రామీణం | 29 సెప్టెంబరు | 23 | 270 | 6 | 95 | జరిగినవి |
| 7. | శ్రీ జ్ఞాన సరస్వతి ఎఫ్.పి.సి.ఎల్ | బాసర్ | 30 సెప్టెంబరు | 30 | 340 | 2 | 83 | జరిగినవి |
| | | | | 241 | 1696 | 99 | 702 | |

**మహాసభ సమావేశాలలో తీసుకున్న ముఖ్యమైన నిర్ణయాలు:**

వార్షిక నివేదికతో పాటు ఆడిట్ చేయబడిన ఆర్థిక నివేదికను మహాసభ ముందు ఛైర్‌పర్సన్ , సిఇఓ సమర్పించారు. బోర్డు సభ్యులు వచ్చే ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌తో పాటు వార్షిక కార్యాచరణ ప్రణాళికను సమర్పించి మహాసభ ఆమోదం తీసుకున్నారు. మహిళా వాటాదారులను రాబోయే 2 సంవత్సరాల్లో 33% నుండి 50%కి పెంచాలని నిర్ణయించారు. పదవీ విరమణ పొందిన బోర్డు సభ్యుల స్థానాల్లో కొత్త బోర్డు సభ్యుల ఎన్నికలు నిర్వహించి వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రతి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ మహాసభ సమావేశంలో సభ్యులు ఉత్సాహముగా పాల్గొని, తమ పూర్తి సహకారము

# తెలంగాణాలో ఏపిమాస్‌కు మరి ఏడు ఎఫ్ పి ఓలు

కేంద్ర ప్రభుత్వ పథకం-10000 ఎఫ్.పి.ఓ.ల ఏర్పాటులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్.ఎఫ్.ఏ.సి. మరియు నాబార్డు ద్వార 2022 సంవత్సరానికి గాను ఏడు ఎఫ్.పి.ఓ.ల ఏర్పాటుకు ఏపిమాస్‌కు మంజూరు చేశారు.. ఇందులో భాగంగా 2022 అక్టోబరు 18 వ తేదీన నిర్మల్ జిల్లా కలెక్టరు శ్రీ మహమ్మద్ ఫారూఖీ అధ్యక్షతన జిల్లా స్థాయి అధికారులు , నాబార్డు డి.డి.యం ప్రభృతుతో కూడిన జిల్లా మానిటరింగ్ కమిటీ సమావేశమై నిర్మల్ జిల్లాలో నూతనంగా లక్ష్మణ్ చాంద, నిర్మల్, కుబీర్, లోకేశ్వరము, ముధోల్ , తానూర్ మండలాలలో ఎఫ్.పి.ఓ.ల ఏర్పాటుకు అనుమతి యివ్వడం జరిగింది. ఈ సమావేశంలో శ్రీ జ్ఞానసరస్వతి ఎఫ్.పి.ఓ ప్రగతి గురించి , క్రొత్తగా ఏర్పాటు చేయబోయే మండలాలలోని రైతులకు అవగాహన కల్పించుటకు సి.ఆర్.పి.ల ఎంపిక, బేస్‌లైన్ తయారీకి ఇర్మా-ఆనంద్ నుండి 14 మంది విద్యార్థులను నియమించిన విషయాలను ఏపిమాస్ డైరెక్టర్ శ్రీ మురళి వివరించారు.

**ఎఫ్.పి.ఓ బోర్డు సభ్యులకు శిక్షణ**

ఎఫ్.పి.ఓ పరిపాలన మరియు నిర్వహణ విధానముపై మూడు రోజుల శిక్షణ , అవగాహన పర్యటన కార్యక్రమం ఆదిలాబాద్ , ఆసిఫాబాద్ జిల్లాలలోని ఎఫ్.పి.ఓల బోర్డు సభ్యులకు , సిబ్బందికి అక్టోబరు 27 నుండి 29 వరకు ఏపిమాస్ హైదరాబాద్ శిక్షణా కేంద్రములో నిర్వహించడం జరిగింది. శిక్షణలో భాగంగా ముల్కనూర్ కోఆపరేటివ్ బ్యాంకును,జనగామ్‌లోని రైతు వికాస ఎఫ్.పి.ఓల సమాఖ్యను, జైకిసాన్ ఎఫ్.పి.ఓను సందర్శించడం జరిగింది. ■

---

అందించారు. కొందరు సభ్యులు సభలో ప్రసంగిస్తూ, కంపెనీ తమకు అందిస్తున్న కార్యక్రమాలపై తమ సంతృప్తి తెలియచేస్తూ, కొన్ని సూచనలను కూడా చేయడం సభ్యుల చురుకైన పాత్రను తెలియపరచింది. సభ్యుల సూచనలను అంగీకరిస్తూ తమ కంపెనీ ద్వారా టార్పాలిన్‌లే కాకుండా ఈ రబీ సీజన్‌లో ఎరువులు విత్తనాలను అందించాలని, ఖరీఫ్ సీజన్ పంటను కొనుగోలుకు తగు ఏర్పాట్లు చేయుటకు మహాసభలు ఆమోదించాయి.

నార్నూర్, సిర్పూర్ (ఉ), ఆదిలాబాద్ రైతు ఉత్పత్తి దారుల కంపెనీలలో కార్యాలయ కార్యకలాపాల కోసం తగినంత భూమిని లీజుకు గాని, కొనుగోలు ద్వారా గాని సేకరించుటకు తీర్మానం చేశారు. నార్నూర్, సిర్పూర్ (ఉ) ఎఫ్.పి.ఓ.లలో వర్మీ కంపోస్టింగ్, సేంద్రీయ ఎరువులు, పురుగు మందుల తయారీకి తగు ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు.

ఈ సమావేశాలలో సభ్యులతో పాటు ఆహ్వానించిన అతిథులలో ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఎం.పి.టి.సిలు, జిల్లా పరిషత్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, వ్యవసాయశాఖ అధికారులు హాజరై తమ సహకారం ఎల్లపుడూ ఉంటుందని, ఎఫ్.పి.ఓ.లు మరింత మెరుగైన సేవలు సభ్యులకు అందించాలని కోరారు. ■

## భిక్కనూరు సమాఖ్య పనితీరు భేష్!

**భి**క్కనూరు సమాఖ్య పనితీరు బాగుందని తొమ్మిది రాష్ట్రాల ప్రతినిధులు ప్రశంసించారు. బుధవారం బిక్కనూరు సమాఖ్య బస్వాపూర్ మహిళ సంఘాన్ని ఏపీమాస్ ఆధ్వర్యంలో మహారాష్ట్ర, గుజరాత్, వెస్ట్ బెంగాల్, బీహార్, ఒడిస్సా, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, చత్తీసుడ్, జార్ఖండ్ రాష్ట్ర ప్రతినిధులు బృందం సందర్శించారు. సమాఖ్య పనితీరు, రుణాలు, రికార్డుల నమోదు తదితర విషయాలను సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డీఎం రమేష్, ఏపీమాస్ ప్రతినిధి శ్రీనివాస్, ఏపీఎం శ్రీనివాస్, ఏపీడీ మురళీకృష్ణ, డీపీఎం రవీందర్ రావు, డీఎంజీ రామచంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పంటలు దివాలా తీయిస్తే, పచ్చళ్ళు కోటీశ్వరులను చేశాయి!

## రాష్ట్రపతి, ప్రధాని ప్రశంసలు పొందిన శ్రీ కృష్ణ పికిల్స్







**కొం**దరు ఓటమిని ఏమాత్రం అంగీకరించరు. ఓడిన రంగంలోనే చివరకు విజయ తీరాలకు చేరుకుంటుంటారు. చివరకు విమర్శకుల ప్రశంసలను అందుకుంటుంటారు. ఇలాంటి విజేతల గురించి తరచూ వింటూనే ఉంటాం. ప్రస్తుతం మనం చెప్పుకోబోయే దంపతులు కూడా ఈ కోవకే చెందుతారు. ఉత్తరప్రదేశ్ మీరట్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అగ్రికల్చరల్ యూనివర్శిటీ కిసాన్ మేళాలో అడుగడుగునా శ్రీ కృష్ణ పికిల్ స్టాల్ అనే దుకాణాలు మనల్ని పలకరిస్తాయి. ఇక్కడ 150 రకాల పచ్చళ్లు, మిఠాయిలు తదితరాలకు సంబంధించిన స్టాళ్లు మనకు కనిపిస్తాయి. ఈ స్టాళ్ల నిర్వాహకురాలు కృష్ణ యాదవ్ అనే మహిళ సక్సెస్ స్టోరీ గురించి తెలుసుకుందాం.

ఉత్తరప్రదేశ్ బులంద్‌షహర్ అనే ప్రాంతానికి చెందిన గోవర్ధన్ యాదవ్, కృష్ణ యాదవ్ దంపతులది. సాధారణ మధ్య తరగతి కుటుంబం. వీరికి స్థానికంగా మూడు ఎకరాల భూమి ఉండేది. ఓసారి వీరు భూమిలో క్యాబేజీ సాగు చేపట్టారు. అయితే తెగులు కారణంగా పంట తీవ్రంగా దెబ్బతింది. తర్వాత రెండో పంట వేయగా... వాతావరణ మార్పుల కారణంగా అందులో కూడా తీవ్ర నష్టం వాటిల్లింది. వరుసగా పంటలో నష్టం రావడంతో ఆర్థికంగా బాగా చితికిపోయారు. దీంతో బంధువులు, స్నేహితులు కూడా వారిని దూరం పెట్టారు. కనీసం పరామర్శించడానికి కూడా ఎవరూ రాలేదు. దీంతో గోవర్ధన్ దంపతులు.. ఆ ప్రాంతాన్ని వదిలి మీరట్ పరిధి నజాఫ్‌గఢ్ ప్రాంతానికి వలస వచ్చారు

ఏదైనా పని చేయాలని అనుకుంటున్న తరుణంలో వీరికి ఊరగాయ, మర్మలాడే అనే జామ్ తయారీకి సంబంధించిన కుటీర పరిశ్రమల గురించి తెలిసింది. మొదట అందులో పనికి కుదిరారు. కొన్నాళ్లకు గోవర్ధన్ భార్య కృష్ణ యాదవ్.. ఊరగాయల తయారీలో మంచి నైపుణ్యం సాధించింది. తర్వాత ఓ స్నేహితుడి సహకారంతో పచ్చళ్లు, మర్మలాడే జామ్ తయారీపై భార్యకు శిక్షణ ఇప్పించాడు.

అనంతరం సొంతంగా పచ్చళ్లు తయారు చేయడం ప్రారంభించారు. మొదట చిన్నగా మొదలుపెట్టి, తాము తయారు చేసిన పచ్చళ్లను సన్నిహితులకు అందించి.. వారి అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. పచ్చళ్లను రుచి చూసిన వారంతా చాలా బాగున్నాయని చెప్పడంతో ఆ వ్యాపారంపై వారికి ఓ ధీమా వచ్చింది. ఈ క్రమంలో వారు కూరగాయ లను కొందరు రైతులు... ధర లేని కారణంగా రోడ్డుపై

**సాధ్యంకాదన్న భావన మదిలోనుంచి తొలగడమే విజయ సాధనకు తొలి అడుగు**




పదేయడాన్ని గుర్తించారు.

దీంతో మొదట్లో పలువురు రైతుల నుంచి కూర గాయలను కొనుగోలు చేసి.. పచ్చళ్లను తయారు చేయడం ప్రారంభించారు. మొదట 20 బాక్సుల క్యాబేజీ ఊరగాయను తయారు చేయడం ద్వారా వ్యాపారాన్ని ప్రారంభించారు. కొందరు స్నేహితులు, సన్నిహితులకు మొదట ఊరగాయను ఉచితంగా అందించేవారు. ఒక్కసారి రుచి చూసిన వారు వీరి వద్ద కొనుగోలు చేయడమే కాకుండా.. వారి వారి బంధువులకు కూడా ఈ ఊరగాయ గురించి తెలియజేసేవారు. ఇలా వీరి ఊరగాయ నాణ్యత గురించి చుట్టు పక్కల ప్రాంతాల్లో అందరికీ తెలిసిపోయింది. ప్రస్తుతం కృష్ణ యాదవ్ 250 మంది మహిళలకు ఉపాధి కల్పిస్తోంది. ఈ మహిళలంతా ప్యాకింగ్, కటింగ్, మిక్సింగ్, మసాలాల తయారీ తదితర పనులు చేస్తుంటారు.

రెండేళ్ల నుంచి వీరు ఎగుమతులు కూడా చేయడం మొదలెట్టారు. ప్రస్తుతం భారతదేశంలోని పలు ప్రాంతాలకు వివిధ రకాల పచ్చళ్లను సరఫరా చేస్తున్నారు. పచ్చళ్లే కాకుండా రసం పొడర్లు, చట్నీ తదితరాల తయారీ కూడా చేపట్టారు. వీరి సొంత బ్రాండ్ పేరుతో ప్రస్తుతం 7 కంపెనీలు నడుస్తున్నాయి. ఈ కంపెనీలు రూ. 8 కోట్ల వార్షిక టర్నోవర్‌కు చేరుకున్నాయి. ప్రస్తుతం ఊరగాయ తయారీలో ఉపయోగించే అన్ని దినుసులనూ స్వయంగా పండించడం వీరి స్పెషాలిటీ. పచ్చళ్ల తయారీపై కృష్ణ యాదవ్ దంపతులు పలువురు ప్రముఖుల నుంచి ప్రశంసలు అందుకున్నారు. ప్రధాని నరేంద్రమోదీ, వ్యవసాయశాఖ మంత్రి రాధాకృష్ణ, నితిన్ గడ్కరీ, హర్యానా సీఎం ఖట్టర్ సాహిబ్, ఉత్తరాఖండ్, పంజాబ్ సీఎం, మాజీ రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ తదితరులు వీరి పచ్చళ్లను పరీక్షించారు.

ప్రముఖులు అందరికీ వీరు తయారు చేసిన పచ్చళ్లు ఎంతో నచ్చడంతో వీరి వ్యాపారానికి తిరుగు లేకుండా పోయింది. అలాగే సినీ నటులు హేమమాలిని, రేణుకా షహానే, జయప్రద, జయాబచ్చన్ తదితరుల నుంచి కూడా ఆమె సన్మానాలు అందుకున్నారు. కృష్ణయాదవ్ ఇప్పటికీ ఊరగాయ తయారీకి సంబంధించిన ప్రతి అంశాన్ని దగ్గరుండి మరీ చూసుకుంటుంటారు. కూలీలతో కలిసి తాము పని చేయడమే కాకుండా... నాణ్యత విషయంలో రాజీ పడక పోవడమే వారి వ్యాపార రహస్యం అని అంతా చెబుతుంటారు. ప్రస్తుతం కృష్ణయాదవ్ దంపతుల కుమార్తె టమాట జ్యూస్ తయారీకి సంబంధించిన మరో పరిశ్రమను నిర్వహిస్తోంది. సాధారణ స్థాయి నుంచి స్వయం శక్తితో అసాధారణ స్థాయికి చేరుకున్న కృష్ణయాదవ్ దంపతులు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ■



# గ్రామ సమాఖ్య మహిళలకు అధ్యక్షురాలి టోకరా !

## గ్రామ దీపిక సస్పెన్షన్, సీసీకి షోకాజ్, ఏపీఎం వివరణకు ఆదేశాలు

**అ**ది కరోనా కష్టకాలం. 2020 సంవత్సరం. తెలంగాణా రాష్ట్రం ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి గ్రామంలో గ్రామ సమాఖ్య మహిళా సభ్యులు ఇంట్లో పూట గడవని ఆ కష్ట కాలంలోను కడుపు కట్టుకొని సంఘానికి డబ్బులు కట్టారు. తాము తీసుకున్న అప్పులతో పాటుగా భవిష్యత్ అవసరాలకు మహిళా సంఘం రక్షణగా ఉంటుందని పైసా పైసా కూడపెట్టి అధ్యక్షురాలి చేతిలో డబ్బులు పెట్టారు. కాని అధ్యక్షురాలు మాత్రం ఆ డబ్బులను తన సొంతానికి వాడుకున్నారు. రెండేళ్లుగా అధ్యక్షురాలు, గ్రామ సమాఖ్యల మహిళల మధ్య డబ్బుల గురించి వివాదం జరుగుతూనే ఉంది. డబ్బులు తీసుకున్న అధ్యక్షురాలు తిరిగి చెల్లించకపోవటంతో మూడు నెలల క్రితం బాధిత మహిళలు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. కాని జిల్లా సెర్ప్ (సొసైటీ ఫర్ ఎలిమినేషన ఆఫ్ రూరల్ పావర్టీ) పర్యవేక్షక అధికారులు మాత్రం విచారణకు కదలలేదు. కార్యాలయం నుంచి కాలు బయట పెట్టకుండానే డబ్బులు మింగిన అధ్యక్షురాలు ఇంట్లో అందుబాటులో లేరని పరోక్షంగా స్వాహా చేసిన వారికి సహకరించారు. దీంతో బాధిత మహిళలు ఇటీవల జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మెరుగు విద్యాచందనకు ఫిర్యాదు చేయటంతో సంబంధిత ఉద్యోగులను సస్పెండ్ చేసి, పోలీసు కేసు, పూర్తిస్థాయి విచారణకు ఆదేశించారు.

సభ్యులు చెల్లించిన డబ్బులను గ్రామ సమాఖ్యల ద్వారా అధ్యక్షురాలు బ్యాంకులో జమచేయాల్సి ఉంటుంది. కాని అధ్యక్షురాలు తన కూతురు చదువు, ఇంటి నిర్మాణం, కుటుంబ అవసరాలు ఉన్నాయని బ్యాంకులో గ్రామ సమాఖ్య తరుపున జమ చేయించాల్సిన రూ.10 లక్షల 74 వేల 722లతో పాటుగా మరో సంఘానికి చెందిన రూ. 2 లక్షలు సొంతానికి వాడుకున్నట్టు సభ్యులు ఆరోపించారు. మహిళా సమాఖ్య సభ్యుల బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ కాకపోవటంతో విషయం వెలుగులోకి వచ్చింది. రెండేళ్లుగా అధ్యక్షురాలికి బాధిత మహిళలకు మధ్య వివాదం జరుగుతూనే ఉంది. అధ్యక్షురాలు స్వాహా చేసిన డబ్బులను అధికారులు వసూలు చేస్తేనే తాము డబ్బులు చెల్లిస్తామని సభ్యులు మండల సమాఖ్య ఎదుట ఆందోళనలు సైతం నిర్వహించారు. కాని అధ్యక్షురాలు మాత్రం స్వాహా చేసిన డబ్బులను తిరిగి చెల్లించలేదు. దీంతో 3 నెలలుగా బాధిత మహిళలు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖలో సెర్ప్ సంబంధిత అధికారులకు పిర్యాదులు చేస్తూనే ఉన్నారు.

**ఐకేపీ సిబ్బందికే వడ్డీకి..!** మహిళా సమాఖ్యల వద్ద డబ్బులు తీసుకున్న అధ్యక్షురాలు ఆ డబ్బులో కొంత మొత్తాన్ని తిరిగి సెర్ప్ అధికారులకే 4 రూపాయల వడ్డీకి ఇవ్వటం గమనార్హం. వడ్డీకి తీసుకున్న లావాదేవీ పత్రాలు సైతం అధ్యక్షురాలి వద్ద ఉన్నాయని బాధిత మహిళలు చెప్పటంతో జిల్లా అధికారులు అవాకయ్యారు.

**చర్యలకు ఆదేశాలు...** గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు సొమ్ములు స్వాహాచేసిన విషయంపై గ్రామ, మండల సమాఖ్యల పరిధిలో గొడవలు జరిగాయి. కాని ఎటువంటి రికవరీ కాకపోవటంతో బాధిత మహిళలు అందరూ కలిసి జిల్లా గ్రామీణాభివృద్ధి కార్యాలయానికి వచ్చి సెర్ప్ అదనపు డీఆర్డీవో జయశ్రీ వద్ద జరిగిన విషయం తెలిపారు. బాధితులకు సపోర్టు చేయని అధికారులు తప్పంతా గ్రామ సమాఖ్యల నిర్వాహణ లోపం అనే రీతితో దబాయించారు. బాధితులపై అధికారి ఎదురుదాడిగి దిగారు. దీంతో బాధిత మహిళలు జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారి మెరుగు విద్యాచందనను కలిసి విషయం తెలియజేశారు. స్పందించిన డీఆర్డీవో వెంటనే గ్రామ దీపికను సస్పెండ్ చేయాలని, సీసీకి నోటీసులు ఇవ్వాలని, ఏపీఎం వివరణ ఇవ్వాలని, సొమ్ములు వాడుకున్న అధ్యక్షురాలిపై పోలీసు కేసు పెట్టాలని ఆదేశించారు.

(ఆంధ్రజ్యోతి సౌజన్యంతో)

■

మూసుకున్న తలుపునే చూస్తూ , తెరచివున్న మరో తలుపును చూడకపోవడమే పెనువిషాదం

# స్త్రీనిధి రుణబకాయిల గోల్‌మాల్ !

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ప్రకాశం జిల్లా,ముండ్లమూరు మండలంలోని వేముల పంచాయతీ పరిధిలోని కమ్మవారిపాలేనికి చెందిన నాలుగు పొదుపు సంఘాల గ్రూపు సభ్యులు 2019 అక్టోబరులో స్త్రీనిధి ద్వారా రూ.2 లక్షల చొప్పున రుణంగా తీసుకున్నారు. ఒక్కొక్క గ్రూపు రూ.2 లక్షలు వడ్డీ రూ.30 వేలు చెల్లించాల్సి ఉండగా అదనంగా రూ.17 వేలు సైతం చెల్లించారు.

ఇటీవల స్త్రీనిధి మేనేజర్ ముండ్లమూరు మండలంలో స్త్రీనిధి పెండింగ్ బకాయిలపై దృష్టి సారించారు. ఈ క్రమంలో ఆ నాలుగు గ్రూపు సభ్యులను బకాయిలపై ప్రశ్నించగా గ్రామ యానిమేటర్ నాగినేని సుబ్బారావుకు చెల్లించామని వారు చెప్పారు.

ఒక్కొక్క గ్రూపునకు రూ.60 వేల వరకు బకాయి ఉన్నట్టు చెప్పటంతో వారంతా కంగుతిన్నారు. ఈ నేపథ్యంలో ధనలక్ష్మి, తిరుమల, శ్రీనివాస, వీరాంజనేయ, జీవ గ్రూపు సభ్యురాళ్ళు స్థానిక వైకేపీ కార్యాలయం ఎదుట ఇటీవల ధర్నా నిర్వహించారు.

మొత్తం నాలుగు గ్రూపులకు సంబంధించి రూ.3.50 లక్షల వరకు నిధులు గోల్‌మాల్ అయినట్టు సభ్యురాళ్ళు తెలిపారు. ధనలక్ష్మి గ్రూపు అధ్యక్షురాలు గోరంట్ల నాసరమ్మతో పాటు నాగినేని మల్లేశ్వరి, నెలకుర్తి రామాంజమ్మ, దూళ్ల భాగ్యలక్ష్మి, బూచేపల్లి శివభాగ్యం, చంద్రగిరి ఈశ్వరమ్మ, గోళ్ల వెంకటరత్నం, కందిమళ్ల శ్రీలత, నాగేంద్రం, తిరుపతమ్మ, మరికొంత మంది సభ్యులు ధర్నాలో పాల్గొన్నారు.

ఈ నాలుగు గ్రూపులే కాకుండా ఇంకా పలు గ్రూపుల్లో నిధులు అక్రమాలు జరిగినట్టు సమాచారం. ఈ విషయమై ఏపీఎం హనుమంతరావును వివరణ కోరగా ఇటీవలే కొత్తగా వచ్చానని, పొదుపు సంఘాలను పిలిపించి విచారించి ఎవరు అక్రమాలకు పాల్పడ్డారో తేలుస్తామని చెప్పారు.

(ఆంధ్రజ్యోతి సౌజన్యంతో)



## పలమనేరు పట్టణ మహిళా సమాఖ్య వార్షిక సర్వసభ్య సమావేశం

పలమనేరు మునిసిపాలిటీలోని సూర్యోదయ పట్టణ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలోని స్లమ్ సమాఖ్యలు వారం రోజులపాటు సర్వసభ్య సమావేశాలను జరుపుకున్నాయి.

ఏపిమాస్ ఎనిమిది నెలల క్రితం (2022 మార్చిలో) పలమనేరులోని ఆర్ పి లకు 'వాష్ 'కార్యక్రమం పై శిక్షణ నిర్వహించింది. అప్పటినుండి వారి ఎస్.ఎల్.ఎఫ్ సమావేశాలలో ఏపిమాస్ ప్రతినిధులు కూడా పాల్గొంటున్నారు.

స్లమ్ సమాఖ్యల సమావేశాలను పూర్తిచేసుకుని, సూర్యోదయ పట్టణ మహిళా సమాఖ్య వార్షిక సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిచింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఛైర్మన్ శ్రీమతి గౌరవ పవిత్ర మురళీకృష్ణ, కౌన్సిలర్ శ్రీ మురళీకృష్ణ, వైస్ ఛైర్ పర్సన్ : శ్రీ కిరణ్, కమిషనర్ శ్రీ కిరణ్ కుమార్ పాల్గొన్నారు. శ్రీ రవి ఈ సమావేశాలను నిర్వహించారు.

గత సంవత్సరం జరిగిన ఆర్థిక లావాదేవీల గురించి, ప్రభుత్వ పథకాల గురించి సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో నీరు, పారిశుధ్యం, పరిశుభ్రత, ఆరోగ్యం, పోషకాహారాల గురించి కొన్ని వందల మందికి తెలియచేసే అవకాశం లభించింది.



# భర్త ఆదాయ వివరాలు భార్య సమాచార హక్కు

**ఆ**దాయం విషయంలో కేంద్ర సమాచార కమిషన్ (సీఐసీ) తాజాగా సంచలన ఆదేశాలు జారీ చేసింది. భర్త ఆదాయ వివరాలను భార్య సమాచార హక్కు చట్టంద్వారా 15 రోజుల్లోగా ఆదాయపు పన్ను శాఖ నుంచి పొందవచ్చని సీఐసీ ఆదేశించింది. సంజు గుప్తా అనే మహిళ తన జీవిత భాగస్వామి ఆదాయ వివరాలను కోరుతూ ఆర్టీఐ దరఖాస్తు దాఖలు చేయడంతో సీఐసీ ఈ ఉత్తర్వులు జారీ చేసింది

తన ఆదాయం గురించి భార్యకు సంజు గుప్తాకు వెల్లడించడానికి ఆమె భర్త నిరాకరించారట. దీంతో భార్య సమాచార హక్కు (ఆర్టీఐ) ద్వారా పొందవచ్చని సీఐసీ పేర్కొంది.

“మీరు ఎంత సంపాదిస్తారు?” వంటి ప్రశ్నలు భార్యలు భర్తలను అడుగుతుంటారు. కాని కొందరు భర్తలు తమ ఆదాయం గురించి చెప్పటానికి నిరాకరిస్తుంటారు.

భార్య సమాచార హక్కును ఉపయోగించి భర్త ఆదాయ వివరాలను పొందవచ్చని సీఐసీ ఆదేశాలు ఇచ్చింది. వివాహ వివాదం, విడాకుల కోసం దరఖాస్తు చేసుకున్నపుడు భార్యాభర్తల మధ్య ఆస్తుల విభజన, భరణం పొందవచ్చు.

కొన్ని సందర్భాల్లో భార్య తన భర్త నుంచి ఆదాయ వివరాలను కోరవచ్చు, భరణం డిమాండ్ చేయవచ్చు. భర్త ఆదాయ వివరాలను వెల్లడించడానికి నిరాకరిస్తే, భార్య ఆర్టీఐ (సమాచార హక్కు) పిటిషన్ దాఖలు చేసి తన భర్త ఆదాయ వివరాలను పొందవచ్చని సీఐసీ తెలిపింది. భర్త నికర పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం వివరాలను 15 రోజుల్లోగా అందించాలని ఆదాయపు పన్ను శాఖను ఆదేశించింది. ■

# చిన్నారి సంక్షేమాన్ని అమ్మమ్మ, తాతయ్య చూస్తే తప్పులేదు : హైకోర్టు

**త**న కుమార్తెను అమ్మమ్మ, తాతయ్యలు అక్రమంగా నిర్బంధించారని ఓ తండ్రి దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్ను హైకోర్టు కొట్టివేసింది. పదినెలల పసిపాప పుట్టిన నాటి నుంచి అమ్మమ్మ, తాతయ్య వద్దే ఉంటోందని, అనారోగ్యంతో తల్లి మరణించిన తర్వాత పాప ఆలనా పాలనా వారే చూస్తున్నారని గుర్తు చేసింది.

పాపకు జన్మతః సంరక్షకుడు ఎవరనేది ముఖ్యం కాదని.. చిన్నారి సంక్షేమమే ప్రధానమని హైకోర్టు తెలిపింది.

చిన్నారిని తనకు అప్పగించాలన్న తండ్రి తనకు నిర్దిష్ట ఆదాయం ఉన్నట్లు ఎలాంటి ఆధారాలూ చూపలేదని పేర్కొంది. ఆ చిన్నారిని అమ్మమ్మ, తాతయ్యలు సంరక్షించడం చట్టవిరుద్ధం కాదని తెలిపింది. ఆ చిన్నారి కస్టడీ కోసం సంబంధిత సివిల్ కోర్టును ఆశ్రయించవచ్చని పిటిషనర్కు సూచించింది.

కస్టడీ వ్యవహారం తేలేవరకు ప్రతి ఆదివారం పాపను చూసుకునేందుకు పిటిషనర్కు వెసులుబాటు ఇచ్చింది. ఈమేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యు. దుర్గా ప్రసాదరావు, జస్టిస్ బీవీఎల్ఎన్ చక్రవర్తితో కూడిన ధర్మాసనం ఇటీవల తీర్పు ఇచ్చింది.

బాపట్ల జిల్లాకు చెందిన సి.గోపి, కె. మౌనికకు 2020వ సంవత్సరంలో వివాహమైంది. వారికి ఓ పాప జన్మించింది. పాప తల్లి అనారోగ్యంతో 2022 ఏప్రిల్లో మరణించింది.

దీంతో పాపను అమ్మమ్మ, తాతయ్యలు సంరక్షిస్తున్నారు. అయితే తన అత్త, మామలు పాపను అక్రమంగా ఎత్తు కెళ్ళారని, చిన్నారిని తనకు అప్పగించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ గోపి హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేశారు. ■

**జీవితంలో ఇంద్రధనుస్సు మెరవాలంటే తుపానులకు కూడా సిద్ధంకావాలి**

# మనదేశంలో మహిళలపై పెరుగుతున్న దాడులు!

**మ**న దేశంలో నిత్యం ఏదో ఒక ప్రాంతంలో మహిళలపై పలు రకాలుగా హింస జరుగుతోంది. 'ఆకాశంలో సగం'గా చెప్పే 'ఆమె' నిత్యం దాడికి గురవుతూనే ఉంది. మిగతా దేశాలతో పోలిస్తే భారత్‌లో స్త్రీకి గౌరవనీయమైన స్థానం ఉంది. అలాంటి చోట మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు చూస్తే ఆవేదన కలగక మానదు. అంతకు ముందు ఏడాదితో పోలిస్తే గతేడాది (2021)లో మన దేశంలో మహిళలపై దాడులు 15.3 శాతం పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ప్రతి లక్షమంది జనాభాలో 8 శాతం మంది ఇలాంటి నేరాలను ఎదుర్కొంటు న్నట్టు నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) తాజాగా విడుదల చేసిన గణాంకాలు చెబుతున్నాయి.

ఎన్‌సీఆర్‌బీ గణాంకాల ప్రకారం.. 2020లో మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి 3,71,503 కేసులు నమోదు కాగా, గతేడాది ఈ సంఖ్య ఏకంగా 4,28,278 పెరిగింది. అంటే ఒక్క ఏడాదిలో 56,775 కేసులు పెరిగాయన్నమాట. అలాగే, ప్రతి లక్షమంది జనాభాలో మహిళలపై నేరాల రేటు 2020లో 56.5 శాతం ఉండగా, 2021లో 64.5 శాతానికి పెరిగింది. ఇలాంటి వాటిలో 31.8 శాతం కేసులకు కారణం భర్త, లేదంటే అతడి బంధువులుగా నివేదిక తెలిపింది. వీటిని 'భర్త, అతడి బంధువుల క్రూరత్వం' వర్గం కింద చూపించింది.

ఆ తర్వాతి వాటిలో మహిళలపై ఆగ్రహం పెంచుకుని ఉద్దేశపూర్వకంగా జరుగుతున్న దాడులు 20.8 శాతంగా ఉన్నాయి. కిడ్నాప్, అపహరణలు 17.6 శాతం ఉండగా, అత్యాచార ఘటనలు 7.4శాతంగా ఉన్నాయి. 2021లో 29 వేల కేసులతో (168.3 శాతం)అసోం నేరాల రేటులో అగ్రస్థానంలో ఉండగా, ఆ తర్వాత ఒడిశా, హర్యానా, తెలంగాణ, రాజస్థాన్ రాష్ట్రాలు ఉన్నాయి. కేసుల పరంగా చూస్తే 56,083కేసులతో ఉత్తరప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాతి రాష్ట్రాల్లో రాజస్థాన్, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, ఒడిశా ఉన్నాయి. అతి తక్కువగా 2021లో నాగాలాండ్‌లో 54 కేసులు మాత్రమే నమోదయ్యాయి. మహిళలపై జరుగుతున్న క్రైం రేట్ పరంగా చూస్తే 5.5 శాతంతో నాగాలాండ్ టాప్ ప్లేస్‌లో ఉంది. ఇక, గతేడాది ఢిల్లీలో నేరాల రేటు అత్యధికంగా 147.6 శాతం నమోదైంది. నమోదైన కేసుల సంఖ్యలోనూ దీనిదే అగ్రస్థానం. 2 మిలియన్లు అంతకంటే ఎక్కువ జనాభా కలిగిన నగరాల్లో జైపూర్ టాప్ ప్లేస్‌లో ఉంది. ఇక్కడ నేరాల రేటు 194 శాతంగా ఉండగా, 147.6 శాతంతో ఢిల్లీ ఆ తర్వాతి స్థానంలో ఉంది. ■

## మోసంచేసే వ్యాధులున్నాయి ... బహుపరాక్ !

**మ**న కళ్లను మనమే నమ్మలేనట్లుగానే.. కొన్ని వ్యాధులు ఇలా వచ్చి అలాపోతాయి. ఆ లక్షణాలు గుర్తు పట్టే లోపే సాధారణ స్థితికి వచ్చేస్తాం. అలాగని వదిలేశా మనుకో. ఇక అవి మన అంతు చూసే దాకా వదలవు. అలాంటి జబ్బుల్లో ఒకటి తాత్కాలిక పక్షవాతం. ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తూ మాయమవుతాయి. దీనికి సకాలంలో వైద్యం చేయించకపోతే తీవ్ర ప్రమాదం వాటిల్లుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

**ఇది బ్రెయిన్ స్ట్రోక్ లాంటి...**

తాత్కాలిక పక్షవాతం లక్షణాలు పూర్తి స్థాయిలో ఉండవు. కాళ్లు చేతులు లాగడం, బలం తగ్గిపోవడం, ఒక కంటి చూపు తగ్గిపోవడం, మాటలో తేడాలుంటాయి. తల తిరుగుతున్నట్టు ఉంటుంది. నడక సరిగా ఉండదు. ఈ లక్షణాలు గంటలోపే తగ్గిపోతాయి. అలా అని తేలిగ్గా తీసుకోవద్దు. భవిష్యత్తో బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే అవకాశం ఉంటుంది. తప్పకుండా సీరియస్‌గా తీసుకోవాలి. పక్షవాతం లక్షణాలు కనిపించిన వారు మధుమేహం, అధిక రక్తపోటును అదుపులో ఉంచుకోవాలి. వ్యాయామం తప్పక చేయాలి. పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి. అప్పుడే ప్రమాదం తగ్గుతుంది. ■

మరో అడుగేస్తే విజయమే అనేది తెలియక విరమించడాన్ని మించిన వైఫల్యమేముంటుంది?

# రాత్రి 7 కాగానే ఆ ఊరిలో టీవీలు, ఫోన్లు బంద్...!

రాత్రి 7 గంటలకు ఆ గ్రామంలో సైరన్ మోగుతుంది. వెంటనే ఊళ్లోని టీవీలన్నీ మూగబోతాయి. సెల్ ఫోన్లు. స్విచ్ ఆఫ్ అయిపోతాయి. పిల్లలంతా బుద్ధిగా పుస్తకాలు ముందేసుకుని చదువుకుంటారు..

రాత్రి 7 గంటలకు ఆ గ్రామంలో సైరన్ మోగుతుంది. వెంటనే ఊళ్లోని టీవీలన్నీ మూగబోతాయి. సెల్ ఫోన్లు స్విచ్ ఆఫ్ అయిపోతాయి. పిల్లలంతా బుద్ధిగా పుస్తకాలు ముందేసుకుని చదువుకుంటారు. గృహిణులు వంటపైనే దృష్టి పెడతారు. ఎనిమిదిన్నర గంటల వరకు ఇలాగే ఊరంతా ప్రశాంతంగా ఉంటుంది.

మహారాష్ట్ర సంగ్లీ జిల్లా కాడేగావ్ మండలం మోహిత్యాంచె వడ్గావ్ గ్రామంలో కనిపించే దృశ్యమిది. ఆగస్టు 15 నుంచి ఆ ఊరిలో నిత్యం ఇలాంటి వాతావరణమే కనిపిస్తోంది. మోహిత్యంచె వడ్గావ్ జనాభా 3,105. లాక్‌డౌన్ సమయంలో ఆన్ లైన్ క్లాసులు వినేందుకు అక్కడి విద్యార్థులకు తల్లిదండ్రులు స్మార్ట్ ఫోన్లు కొనిచ్చారు. అప్పట్నుంచి, పిల్లలంతా గంటల తరబడి మొబైల్ ఫోన్లతోనే కాలక్షేపం చేయడం ప్రారంభించారు. బడి నుంచి ఇంటి కొచ్చాక పుస్తకం తీయడం దాదాపు మానేశారు. మహిళలేమో సాయంత్రం టీవీ సీరియల్స్ చూస్తూ గడిపేవారు.

ఈ పరిస్థితిపై గ్రామ సర్పంచ్ విజయ్ మోహితే ఆందోళన చెందారు. దీన్ని మార్చకపోతే విద్యార్థుల భవిష్యత్తు దెబ్బ తింటుందని భావించారు. ఆగస్టు 15న గ్రామంలోని మహిళలందరితో సమావేశం అయ్యారు. రోజూ రాత్రి 7 నుంచి 8.30 మధ్య టీవీలు, సెల్ ఫోన్లు పూర్తిగా ఆఫ్ చేయాలని తీర్మానించారు.

ఈ నిర్ణయం అమలును పర్యవేక్షించే బాధ్యతను ప్రభుత్వ ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, పంచాయతీ సభ్యులకు అప్పగించారు. టీవీలు, సెల్ ఫోన్లకు దూరంగా ఉంచేందుకు గ్రామ ప్రజలు మొదట్లో కాస్త ఇబ్బంది పడ్డారు. క్రమంగా అలవాటుపడ్డారు. సైరన్ మోగగానే పిల్లలు పుస్తకాలు తీస్తున్నారు. ■

# సేంద్రియ సేద్యంపై ఎన్.ఐ.పి.హెచ్.ఎం.చే 3 నెలల కోర్సు

రసాయనిక ఎరువులు, పురుగుమందులు వాడకుండా సేంద్రియ ఎరువులు, జీవన ఎరువులు, జీవన పురుగు మందులు, మిత్రపురుగులను ఉపయోగించి సేంద్రియ సేద్యం చేసే పద్ధతులపై హైదరాబాద్‌లోని కేంద్ర వ్యవసాయ శాఖ అనుబంధ సంస్థ జాతీయ మొక్కల ఆరోగ్య యాజమాన్య సంస్థ (ఎన్.ఐ.పి.హెచ్.ఎం.) 3 నెలల ఆచరణాత్మక శిక్షణ ఇవ్వనుంది. భారతీయ వ్యవసాయ వ్యవస్థల పరిశోధనా సంస్థ, జాతీయ సేంద్రియ / ప్రకృతి వ్యవసాయ సంస్థ, మేనేజ్‌తో కలిసి ఈ సర్టిఫికెట్ కోర్సును నిర్వహిస్తున్నట్లు ఎన్.ఐ.పి.హెచ్.ఎం. తెలిపింది. కనీసం ఇంటర్ పాసై లేదా టెన్త్ + వ్యవసాయంలో పాలిటెక్నిక్ పూర్తి చేసిన 18 ఏళ్లు పైబడిన స్త్రీ/పురుషులు అర్హులు. గ్రామీణ యువతకు ప్రాధాన్యం. 25 మందికి మాత్రమే ప్రవేశం. సేంద్రియ సాగులో అన్ని అంశాలతో పాటు సర్టిఫికేషన్ పొందటం, సేంద్రియ వ్యవసాయోత్పత్తుల మార్కెటింగ్ నైపుణ్యాలను సైతం నేర్పిస్తారు. ఈ ఏడాది డిసెంబర్ 1న ప్రారంభమై వచ్చే ఏడాది మార్చి 10న కోర్సు ముగుస్తుంది. మొదటి 21 రోజులు హైదరాబాద్ రాజేంద్రనగర్లోని ఎన్.ఐ.పి.హెచ్.ఎం. ఆవరణలో తరగతి గదిలో పాఠాలు చెబుతారు. తర్వాత 60 రోజులు అభ్యర్థులతో పొలంలో స్వయంగా సేంద్రియ పంటలు సాగు చేయిస్తారు. చివరి పది రోజులు సాగులో ఎదురైన సమస్యలపై శిక్షణ ఇస్తారు. ఎన్.ఐ.పి.హెచ్.లో ఉచిత వసతి కల్పిస్తారు. భోజన ఖర్చులు అభ్యర్థులే భరించాలి. ఫీజు రూ.6,500 చెల్లించి, నవంబర్ 19వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి. ■

నిన్నటి విషాదం రేపటి వినోదం కావచ్చు

# నేల ఆరోగ్యం - ఉత్పాదకత పెంపుదల

ఆరోగ్యంగా ఉన్న నేలకు ప్రతికూల పరిస్థితులను తట్టుకునే బలం ఉంటుంది
నేల ఆరోగ్యంగా ఉండాలంటే, అందులో తగినంత సేంద్రియ పదార్థం ఉండాలి

## చేపట్టే పనులు



లోతుగా దుక్కులు దున్నడం



మల్చింగ్



పొలంలో పచ్చి రొట్ట ఎరువు సాగు



వైవిధ్య పంటల సాగు



చెరువు మట్టి చల్లడం



పంటలమార్పిడి



జీవ ఎరువుల వాడకం



నాణ్యమైన విత్తనాల వాడకం

NABARD

MAHILA SADHIKARATHA
Publication Date: 01-11-2022 ; Posting Date: 05 & 06-11-2022

RNI Regd No: TELTEL / 2003 /16365
Postal Regd No: HD/1064/2021-23




ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎఫ్ పి ఓలకు నిర్వహించిన వర్క్ షాప్‌లో ప్రసంగిస్తున్న శ్రీ చిరంజీవి చౌదరి, శ్రీ శ్రీధర్



ఏపిమాస్, ఎన్ ఐ పి హెచ్ ఎం సంస్థ కలిసి పనిచేయడానికి కుదిరిన ఒప్పందం



ఎనిమిది రాష్ట్రాల ఆదర్శ స్వయంసహాయ సమాఖ్యలకు ఏపిమాస్ శిక్షణ



ముంబై నాబార్డ్ ప్రధాన కార్యాలయంలోని డి ఎం డిలు, సి జి ఎంలతో శ్రీ సి ఎస్ రెడ్డి మాటామంతి

## ఏపిమాస్ మార్గదర్శకత్వంలోని మరికొన్ని ఎఫ్ పి ఓల వార్షిక మహాసభల దృశ్యమాలిక





బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఎఫ్ పి ఓ ... ఆదిలాబాద్ రైతు సాధికారత ఎఫ్ పి సి ...ఇచ్చోడ రైతుబిడ్డ ఎఫ్ పి సి





రేనాటి ఎఫ్ పి సి ... రుద్రవరం ఎఫ్ పి ఓ ...





సిరికొండ సిరిసంపద ఎఫ్ పి ఓ ... అసిఫాబాద్ ఉజ్వల ఎఫ్ పి సి

To ADDRESS



ఇర్మాలో శిక్షణపొంది సర్టిఫికేట్లు అందుకున్న
శ్రీ గోపాల్‌రెడ్డి, శ్రీమతి అనూష, శ్రీ మహీంద్ర, శ్రీ చందన్



బట్వాడా కాకపోతే దయచేసి ఈ చిరునామాకు తిప్పిపంపండి

ఎడిటర్, ఏపిమాస్ కార్యాలయం, ప్లాట్ నెం.11-12, హుడా కాలని, తానీషా నగర్, డ్రీమ్ వ్యాలీ దగ్గర, మణికొండ, రంగారెడ్డి జిల్లా, హైదరాబాదు-500089